RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



04 మార్చ్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:234

## కృష్ణాజలాలు, పలు ప్రాజెక్టుల అనుమతులపై కేంద్ర జల్‌శక్తిమంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ భేటీ



న్యూఢిల్లీ, మార్చి )కృష్ణాజలాలు సహా గోదావరి ప్రాజెక్టులపై తెలుగు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతున్న వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్? పాటిల్‌తో దిల్లీలో చర్చలు జరిపారు. తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఆర్? పాటిల్‌తో రేవంత్‌రెడ్డి సమావేశం కాగా పలు అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు భేటీ తర్వాత వెల్లడించారు.డీపీఆర్? రాలేదని చెప్పారు : కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కేంద్ర మంత్రికి వివరించినట్లు చెప్పిన ఉత్తమ్?, ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీళ్లు తీసుకుంటోందని ఫిర్యాదు చేసామన్నారు. కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని ఏపీ నీటి తరలింపును ఆపాలని కోరామన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ఏపీ తీసుకునే 10 వేల క్యూసెక్కులను 5 వేల క్యూసెక్కులకు తగ్గించేందుకు హామీ ఇచ్చారని వివరించారు. ముచ్చుమర్రి నుంచి కూడా తరలించకుండా ఆపుతామని చెప్పారన్న ఉత్తమ్? గోదావరిపై ఏపీ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు విషయాన్ని కూడా కేంద్ర మంత్రికి వివరించామన్నారు. అయితే ఆ ప్రాజెక్టుకు సంబంధించి తమకు ఎలాంటి ప్రతిపాదన, డీపీఆర్? రాలేదని కేంద్ర మంత్రి అన్నారని తెలిపారు. ఆ ప్రాజెక్టు వివరాలు వస్తే తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారని వివరించారు.

ట్రైబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయడానికి అంగీకారం తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలకు సంబంధించి ట్రైబ్యునల్-2లో విచారణ త్వరగా పూర్తిచేయాలని కోరామన్న ఉత్తమ్ పాలమూరు రంగారెడ్డి, సీతారామ సాగర్, సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ ప్రాజెక్టులకు ఏఐబీపీ లేదా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ నుంచి నిధులివ్వాలని కోరామన్నారు. మోనికుంట వాగు, చిన్నకాళేశ్వరం, ఛనాఖా-కొరటా ప్రాజెక్టులకు కూడా నిధులివ్వాలని కోరగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కృష్ణా ప్రాజెక్టుల్లో వెంటనే టెలీమెట్రీలు ఏర్పాటుచేయాలని కోరగా వెంటనే ప్రక్రియ చేపడుతామన్నారని చెప్పారు. కృష్ణా జలాల వినియోగంలో రోజువారీ జోక్యం చేసుకోడానికి, ట్రైబ్యునల్ విచారణ త్వరగా పూర్తి చేయడానికి ఒప్పుకున్నారని తెలిపారు.అందుకు మేం సిద్ధంగా లేము : తెలంగాణలో నికర జలాల ఆధారంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు కేటాయింపుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని కోరినట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యను గోదావరిపైనా ఎదుర్కోడానికి తెలంగాణ సిద్ధంగా లేదని చెప్పారు.

"తెలంగాణలో గోదావరిపై ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులే జరగలేదు. మాకు కేటాయింపులు జరిగిన తరువాతే ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలి. కృష్ణా జలాల విషయంలో వచ్చిన సమస్యలే భవిష్యత్‌లో గోదావరి విషయంలో వస్తాయి. తెలంగాణ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పిన అభ్యంతరాలను ఉపసంహరించుకోవాలి. అప్పుడే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుంది."అని అన్నారు మేడిగడ్డ మరో రెండు ప్రాజెక్టులపై జాతీయ డ్యాం భద్రత అథారిటీ చేస్తున్న విచారణ నివేదికను త్వరగా ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరగా త్వరలో నివేదిక ఇస్తామని చెప్పారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## బాధ్యతగా, అంకితభావంతో పనిచేయాలి: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

### జిహెచ్ఎంసి లో 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్లను అందజేసిన మేయర్



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: హైదరాబాద్, మార్చి 3: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు పోస్టింగ్ ఆర్డర్స్ ను సోమవారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అందజేశారు. ఈ నియామకాలు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) ద్వారా గ్రూప్ 4 రిక్రూట్‌మెంట్‌లో భాగంగా జిహెచ్ఎంసి కి కేటాయించిన అభ్యర్థుల్లో రిపోర్ట్ చేసిన 174 మంది జూనియర్ అసిస్టెంట్లకు జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్, జోనల్, సర్కిల్ కార్యాలయాలకు కేటాయిస్తూ పోస్టింగ్ ఆర్డర్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సంబంధిత ఉద్యోగులకు అందజేశారు.

ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... ఉద్యోగాలు పొందిన అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. ఇంత మందికి జీహెచ్ఎంసీలో ఉద్యోగాలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని రిలాక్స్ కావద్దని, ప్రతి ఉద్యోగి బాధ్యతగా అంకితభావంతో పనిచేసి కార్పొరేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించినప్పుడే ఆ ఉద్యోగికి గుర్తింపుతో పాటు మరింత ఉన్నతంగా రాణిస్తారని అన్నారు. ముఖ్యంగా నగరంలో హెల్త్, శానిటేషన్ నిర్వహణ బాగుండాలని, ఆ విషయంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పెద్ద ఎత్తున ఉద్యోగ నియామకాలు చేసిన గౌరవనీయ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్, జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, ఏఎంసి జీవన్ కుమార్, ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు,తదితరులు పాల్గొన్నారు.




## సైంధవుడిలా అడ్డుపడుతున్న కిషన్ రెడ్డి

### కవిత పింక్ బుక్ లో బీఆర్ఎస్ నేతల స్కాంల గురించి రాయాలి టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్





నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:గాంధీ భవన్‌టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం మీడియాతో మాట్లాడారు. × ఎన్నికల వరకే రాజకీయాలు.. ఎన్నికల తర్వాత రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం. అడుగడుగునా బీజేపీ కేంద్ర మంత్రులు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సైందవుడిలా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణపై నిత్యం విషం చిమ్ముతున్నారు. బిజేపి బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం లో భాగంగానే కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి మోకాలడ్డుతున్నారు. బీజేపీ 8 మంది ఎంపీలు తెలంగాణ అభివృద్ధి కోసం ఏనాడైనా ప్రధాని మోదీని కలిసి చర్చించారా అని ప్రశ్నించారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిస్తే కేంద్రంను ఒప్పించి నిధులు ఎందుకు తీసుకురావడం లేదు. కేంద్రం సహకరిస్తే తెలంగాణ అభివృద్ధి ముందుకు సాగుతుంది. కేంద్రం వైఖరితో మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మూసి ప్రక్షాళనకు కేంద్రం ఎందుకు సహకరించడం లేదు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ గురించి కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటు. ఆదిలాబాద్, భద్రాచలం, నిజామాబాద్ ఎయిర్ పోర్ట్ లు పెండింగ్ లోనే ఉన్నాయి. కిషన్ రెడ్డి ని సూటిగా అడుగుతున్నా.. తెలంగాణ అభివృద్ధి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు. వరంగల్ మామునూరు విమానాశ్రయానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించలేదని బీజేపీ కేంద్ర మంత్రులే చెబుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అన్ని విధాలా కేంద్రానికి సహకరిస్తున్నా రాజకీయాలు చేస్తున్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఆశిస్తున్న రఘునందన్ రావు పాచికలు పార్టీలో పారకపోవడంతో దిక్కుతోచని స్థితిలో తెలంగాణలో పాలన పడకేసిందంటూ కాంగ్రెస్పై నిరాధర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

బీసీ బిడ్డ బండి సంజయ్ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి, అగ్రవర్ణాల వారికి ఇచ్చినప్పుడు రఘునందన్ రావు ఎందుకు మౌనం దాల్చారు..? కవిత పింక్ బుక్ అంటున్నారు..మొదట అందులో వారి పార్టీ నేతల స్కాంల గురించి రాయాలి మహిళలను స్వయం ఉపాధిలో ప్రభుత్వం బలోపేతం చేస్తున్నందుకు కవిత ఉద్యమబాట పట్టారా..? ×ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నా కవితకు కనిపించడం లేదా..? మహిళలు ఒకరి మీద ఆధార పడకుండా స్వయం ఉపాధితో సొంత కాళ్ల బీద నిలబడేలా వారికి ప్రెటోల్ బంకులు కేటాయించినందుకు కవిత ఉద్యమిస్తున్నారా..? పాఠశాలల, హాస్టళ్లలోని పిల్లల యూనిఫాంలను కుట్టే వ్యాపారాన్ని మహిళలకు కట్టబెడుతున్నందుకు కవిత ఉద్యమిస్తున్నారా..? ×ఆడబిడ్డల పేరు మీద 4.50 లక్షల పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందనందుకు కవిత ఉద్యమిస్తున్నారా..? ×ఇందిరమ్మ మహిళా క్యాంటీన్లతో మహిళలకు స్వయం ఉపాధి కల్పించినందుకు కవిత ఉద్యమిస్తున్నారా అని ప్రశ్నించారు.

## గోషామహల్ నియోజకవర్గం లో ప్రభుత్వ భూమి కబ్జా అక్రమ కట్టడాలకు నిలయంగా జీహెచ్ఎంసీ సర్కిల్ 14






GOSHAMAHAL CONSTITUENCY DEVELOPMENT FORUM

గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:గోషామహల్ నియోజకవర్గం జాంబాగ్ డివిజన్ జీ హెచ్ ఎమ్ సి పరిధిలోని కరాచీ బేకెరి సమీపమున సూర్య మహల్ నోటిఫైడ్ స్లం లో గతంలో నిరుపేదలకు ప్రభుత్వ స్థలంలో పట్టాలను ఇవ్వడం జరిగింది. కాలక్రమేణా భూ భాకాసురుడి కన్ను ఈస్థలంపై పడినది. సూర్య మహల్ నోటిఫైడ్ స్లం పట్టదారులను లోబరుచుకొని డబ్బు ఆశ చూపి ఆక్రమించి స్థానిక రాజకీయ నాయకుల రెవిన్యూ మరియు మున్సిపల్ అధికారుల సహకరం తో రెవిన్యూ వారిచే ఎన్ వో సి మరియు బల్దీయా సర్కిల్ 14 వారిచే నిర్మాణం అనుమతులు కూడా పొందలేదు. స్థానికులు ఎన్ని మార్లు సంభంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిపటికిని పేడచెవిన పెడ్తున్నారు అని ప్రజలు తెలుపుతున్నారు. ఈ పట్టాలకు సంబంధించిన వివరాలు స్థానిక ప్రజలు సంఘాల తరుపున సంబంధిత అధికారులకు కోరిన వివరాలు ఇవ్వడానికి నిరాకరించడం లేదా మాట దాటేయడం చేస్తున్నారు.ఇప్పుడు స్వాయానా మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి ఆదీనంలో ఉన్న విషయం అందరికి తెలిసినదే.ముఖ్యమంత్రి పదే పదే అధికారులు భాద్యతతో వ్యవహరించి మున్సిపల్ శాఖకు మంచి పేరు తేవాలని కోరుతున్నాప్పటికి మున్సిపల్ అధికారులు నిమ్మకు నిరెత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు.సూర్యమహల్ నోటీఫయిడ్ స్లమ్ అక్రమ కట్టడం విషయమై 5 నవంబర్ 2024 నాడు హైడ్రాకమీషనర్ కు లిఖిత పూర్వకంగా కంప్లైంట్ ఇవ్వడం జరిగినది.ఆ కాపీని సంబంధిత ఎమ్మర్వోకు ఇచ్చినామని స్థానిక ప్రజలు తెలియజేశారు.ఇందులో ఎమ్మార్వో కార్యాలయంలో నాటకీయ పరిణామం ఏమనగా ఇట్టి విషయం కోర్టు పరిధిలో ఉన్నపుడు సంబంధిత అధికారులు సూర్య మహల్ నోటిఫైడ్ స్లం పట్టాల విషయం కోర్టుకు తెలియపరచడంలో విఫలమయ్యారని బిల్డర్‌కు భూఅక్రమణదారునికి అనుకూలంగా వ్యవహరించారని స్థానిక ప్రజలలో చర్చ ఇట్టి విషయమై మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు ఒక్కటై బ్లిడర్‌కు అనుకూలంగా ఉన్నారని గమనించిన గోషామహల్ కానిస్టేన్సీ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో రెవెన్యూశాఖ మంత్రి పోంగులేటీ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం సమర్పించగా ఆ వినతి పత్రాన్ని హైదరాబాద్ కలెక్టర్‌కుదీన్ని పరీక్షించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు పంపారు.ప్రభుత్వ భూమి అయిన ప్రైవేటు భూమి అయిన నిర్మాణం చేపట్టేటపుడు ఎన్‌వోసీ సర్టిఫికేట్ మరియు సెట్ బ్యాక్‌లతో కూడిన జీహెచ్ఎంసీ ద్వారా అనుమతి పొందాలే అలాంటి అనుమతుల సమాచారం కొరకు స్థానిక ప్రజలు స్థానిక సంఘాల నాయకులు వివరణ కోరగా జవాబు దాటేస్తున్నారని చెపుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్పోరేటర్ కూడా చూసి చూడనట్టుగా పోతున్నారని అనుకుంటున్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్ జీహెచ్ఎంసీ లో ఉన్నత స్థానంలో ఉన్న కార్పోరేటర్ భర్త (గోషామహల్ నియోజకవర్గం కాదు) కాంగ్రెస్ పార్టీలో చేరి గోషామహల్‌నియోజకవర్గంలో స్థానిక నాయకులతొ కలిసి అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్నారని దీనివలన కాంగ్రెస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గంలో కనుమరుగయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు అంటున్నారు.జీహెచ్ ఎంసీ కొత్తగా సర్కిల్14 బాధ్యతలు చేపట్టిన అధికారిణికి ఈ విషయం వినతి పత్రం ద్వారా దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగినది.ఇప్పటికైనా గోషామహల్ నియోజకవర్గం భూకబ్జాలుఅక్రమ కట్టడాలు ఆగుతాయా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

***ప్రజాబలం తెలుగు దినపత్రిక బ్యూరో ఛీఫ్ సూర్య మహల్ స్లం విషయంలో ఫోన్‌ద్వారా వివరణ కోరగా నాంపల్లి ఎమ్మార్వో సూర్య మహల్ స్లం విషయంలో మేము ఇందులో జోక్యం చేసుకోవద్దని కోర్టు ఆదేశాలున్నాయని తెలిపారు.నేను ప్రస్తుతం లీవ్‌లో ఉన్నాను.అని తెలియజేశారు.***

# ప్రజాబలం


**04 మార్చ్ 2025 మంగళవారం**


## నేరరాజకీయాలకు ఫుల్ స్టాప్ లేనట్టేనా

దొంగకే శిక్ష వెయ్యమని దొంగకే చెబితే ఎలా ఉంటుంది..? ఆలోచించండి! కేంద్ర ప్రభుత్వం ధోరణి కూడా అచ్చం అలాగే ఉంది. న్యాయం తన పని తాను చేసుకుపోతుందని చెప్పే ప్రభుత్వం.. రాజకీయ నేతల్లో నేరస్థుల అంశం మాత్రం కోర్టులకు కాదు.. రాజకీయ నాయకులకే వదిలేయమంటోంది. వారికి ఎంత శిక్ష వేయాలన్నది వారే నిర్ణయిస్తారని చెబుతోంది. ఏంటీ విడ్డూరం అనుకుంటున్నారా..? అవును, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నేతలు.. రాజకీయ పదవులె చేపట్టకుండా, జీవితకాలం నిషేధించడం కఠిన చర్య అవుతుందట! ఇప్పుడున్న ఆరేళ్ల నిషేధం చాలు.. దాని కంటే ఎక్కువ శిక్ష వేయాలంటే అది పార్లమెంట్‌లో ఉన్న రాజకీయ నేతలకే వదిలేయమని మోడీ ప్రభుత్వం మొహమాటం లేకుండా చెబుతోంది. భారతదేశంలో నేరాలు, రాజకీయాలు ఎంతగా ముడిపడి ఉంటాయంటే? క్లీన్ పొలిటీషియన్‌ని భూతద్దంలో పెట్టి వెతకినా కనిపెట్టడం చాలా కష్టం. ప్రస్తుతం, చట్ట సభల్లో కూర్చున్న ప్రజాప్రతినిధుల్లో నేర చరిత్ర ఉన్నోళ్లు ఎంతమందో తెలిస్తే.. షాకవుతాం. అవినీతి, క్రిమినల్ కేసుల్లో దోషులుగా ఉన్నవాళ్లు చాలా మంది పార్లమెంట్, శాసనసభల్లో దర్జాగా కూర్చొని పాలన చేస్తున్నారు. వీళ్లందరి నేరాలూ కోర్టుల్లో రుజువైనా.. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయొచ్చు. అధికారం చేపట్టొచ్చు.. అజమాయిషీ చేయొచ్చు. ఇది కరెక్టేనా..? కేంద్ర ప్రభుత్వం తీరు చూస్తుంటే.. "అందులో ఏమంత పాపం ఉంది..? నిరభ్యంతరంగా దోషులు రాజకీయాల్లో ఉండొచ్చని" అన్నట్లుంది. వివిధ క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం చాలా కఠినమైన చర్య అని కేంద్రం భావించింది.ప్రస్తుత చట్టాల ప్రకారం ఆరు సంవత్సరాల అనర్హత కాలం చాలని కేంద్రం, సుప్రీంకోర్టుకు తెలియజేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలని.. దేశంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరుతూ.. న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణలో భాగంగా ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 8, సెక్షన్ 9 రాజ్యాంగ చెల్లుబాటుపై స్పందన తెలియజేయాలని కేంద్రంతో పాటు ఎన్నికల సంఘాన్ని ఈ నెల 10న సుప్రీంకోర్టు కోరింది. ఈ క్రమంలోనే కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో.. అనర్హత కాలాన్ని నిర్ణయించడం పూర్తిగా పార్లమెంటు పరిధిలో ఉంటుందని కేంద్రం పేర్కొంది.ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 8 (1) ప్రకారం, అనర్హత కాలం, దోషిగా తేలిన తేదీ నుండి ఆరు సంవత్సరాలు లేదా? జైలు శిక్ష విధించబడితే, విడుదల తేదీ నుండి ఆరు సంవత్సరాలు రాజకీయాల్లో పదవులు చేపట్టకుండా నిషేధం ఉంది. ఇక, సెక్షన్ 9 ప్రకారం, అవినీతి లేదా దేశ ద్రోహం కారణంగా తొలగించిన ప్రభుత్వ ఉద్యోగులను తొలగింపు తేదీ నుండి ఐదు సంవత్సరాల కాలానికి అనర్హులుగా ప్రకటిస్తారు. అయితే, ఈ రెండు సందర్భాలలోనూ అనర్హత కాలం జీవితాంతం ఉండాలని న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ కోరారు. అయితే, కేంద్రం సమర్పించిన న్యాయ సమీక్ష అఫిడవిట్‌లో.. శిక్షల ప్రభావాన్ని నిర్ధిష్ట కాలానికి పరిమితం చేయడం రాజ్యాంగ విరుద్ధం కాదనీ.. ఇది ఇప్పటికే ఉన్న చట్టం ప్రకారం సబబేనని కేంద్రం పేర్కొంది.ఇక, పిటిషనర్ లేవనెత్తిన అంశాలు.. విపరీత పరిణామాలకు దారి తీస్తాయనీ.. నిజానికి, దీనిపై చివరి నిర్ణయం తీసుకోవడం పార్లమెంటు శాసన విధానం పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, పార్లమెంట్ న్యాయ సమీక్షలో, సుప్రీంకోర్టు చట్టాలను రాజ్యాంగ విరుద్ధమైనవిగా కొట్టివేయొచ్చనీ.. కానీ, పిటిషనర్ కోరిన జీవితకాల నిషేధం సబబు కాదనీ కేంద్రం వాదించింది. దీనితో, ఈ అంశం న్యాయ వ్యవస్థకు సంబంధం లేదని పరోక్షంగా తేల్చిచెప్పింది కేంద్రం.ఇక, ప్రస్తుత చట్టాలు రాజ్యాంగపరంగా బలమైనవనీ.. అదనపు అధికార ప్రతినిధ్యం ఏమంత దుర్మార్గం కాదనీ కేంద్రం తన అఫిడవిట్‌లో వెల్లడించింది. అలాగే, దేశ రాజ్యాంగం.. ఇలాంటి అనర్హతలను నియంత్రించే మరిన్ని చట్టాలను రూపొందించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా? అనర్హతకు కారణాలు, అనర్హత వ్యవధిని నిర్ణయించే అధికారం పార్లమెంటుకు ఉందని తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభలు, శాసన మండలి సభ్యత్వానికి అనర్హతలను వివరించే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 102, 191లను ఉటంకిస్తూ కేంద్రం తన అఫిడవిట్‌లో ఈ వాదనలు చేసింది.అయితే, ఏప్రిల్ 2013లో, సుప్రీంకోర్టు కనీసం రెండేళ్ల జైలు శిక్ష విధించబడిన ఎంపీలు, ఎమ్మెల్యేలను మూడు నెలల అప్పీల్ చేసుకునే అవకాశం లేకుండా వెంటనే సభ నుండి అనర్హులుగా ప్రకటిస్తామని తీర్పు చెప్పింది. కాగా.. నాడు, కేంద్రంలో ఉన్న యుపిఎ ప్రభుత్వం దీనిని తోసిపుచ్చడానికి ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ చర్యను పూర్తిగా అర్థంలేనిదని అన్నారు. చివరికి ఆర్డినెన్స్‌ను రద్దు చేశారు.ప్రస్తుత నిబంధనల్లో? ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారం ఒక రాజకీయ నాయకుడు క్రిమినల్ కేసులో దోషిగా తేలితే ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం విధిస్తారు. ఆరేళ్ల తర్వాత తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది. నేరస్థులు రాజకీయాల్లో ఉండకూడదుపాలన స్వచ్ఛంగా ఉండాలంటే, క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలినవారిపై శాశ్వత నిషేధం ఉండాలి. ప్రజాస్వామ్యంలో నైతిక విలువలు కాపాడాలి ? రాజకీయ నాయకులు అనేవారు ఎలాంటి మచ్చ లేకుండా ఉండాలి. కేంద్రం సమర్పించిన అఫిడవిట్ తర్వాత.. ఇప్పుడు సుప్రీంకోర్టు దీనిపై తుది తీర్పు ఇవ్వాల్సి ఉంది. కాగా.. ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరిగే అవకాశముంది. ఇందులో, సరైన వాదోపవాదాలు జరిగితే.. రాజకీయ నాయకుల అర్హతలు, నిషేధ నిబంధనలపై భవిష్యత్‌లో మార్పులు వచ్చే అవకాశం కూడా ఉంది. కానీ, కేంద్రం దీనిపై స్పష్టంగానే తన అఫిడవిట్‌లో వివరణ ఇచ్చింది కాబట్టి, పార్లమెంట్‌లో చర్చకు వచ్చినా ఏ పార్టీ మార్పు చేయాలని అంగీకరిచకపోవచ్చు. ఎందుకంటే, పొలిటికల్‌గా ఎంత శత్రుత్వం ఉన్నా.. అల్టిమేట్‌గా అందరూ రాజకీయ నాయకులే..!నిజానికి, అవినీతిలో కూరుకుపోయిన రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తున్నాయి. దేశవ్యాప్తంగా జరిగిన సర్వేలు ఈ కుళ్ళిపోయిన నిజాన్ని ఎప్పటి నుండో ఎత్తి చూపుతున్నాయి. ఆ మధ్య.. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులలో దాదాపు 33 శాతం మందిపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీళ్లపైన ఉన్న కొన్ని అభియోగాలు చిన్నవే అయినప్పటికీ.. 20 శాతం మంది ఎంపీల మీద హత్యాయత్నం, ప్రభుత్వ అధికారులపై దాడి, దొంగతనం వంటి తీవ్రమైన అభియోగాలు ఉన్నాయి.రాజకీయాల్లోకి ప్రవేశించడమంటే అవినీతికి పాల్పడడం అన్న అభిప్రాయం ఈ దేశంలో దాదాపు అందిరిలో ఉంది. ఏ ఎన్నికలు చూసుకున్న అధిక శాతం అభ్యర్థులు అయితే కోటీశ్వరులు, లేకపోతే నేరస్తులు. ఆర్థికబలం, అంగబలం లేనివాళ్ళు ఎన్నికల్లో గెలవరనే భావన పార్టీల్లోనే కాదు.. ప్రజల్లో కూడా బలంగా నాటుకుంది. ఆ బలాలు ఉన్న అభ్యర్థిని గ్యారెంటీగా ఏదో ఒక పార్టీవాళ్ళు లాగేసుకోవడం.. వాళ్లను గెలిపించేదాకా ప్రజల్ని ఆకర్షించడం అలవాటుగా మారింది. ప్రజలకు కూడా వేరే ఆప్షన్ లేకుండా పోయింది.నిష్పక్షపాతంగా ప్రభుత్వ విధానాలు అమలు కావు. నేరస్థులు నేతలైతే? ప్రభుత్వ ఉద్యోగుల సమగ్రతపై తీవ్రమైన ప్రభావం ఉంటుంది. ఇది సమాజంలో అవినీతిని పెంచుతుంది. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును ప్రభావితం చేస్తుంది. సామాజిక అసమానతకు కూడా కారణమవుతుంది. ముఖ్యంగా, సమాజంలో హింసాత్మక సంస్కృతిని పెంచుతుంది. ముఖ్యంగా, దేశానికి వెన్నుముకగా ఉండాల్సిన యువత తప్పుదారి పడుతుంది. ఇలాంటి పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసాన్ని తగ్గిస్తుంది.బదులుగా పార్టీకి మరింత డబ్బు వచ్చి పడుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే.. కర్ణుడి చావుకి సవాలక్షా కారణాలన్నట్లు నేరస్థులు రాజకీయాలను ఏలడానికి చాలా లొసుగులే ఉన్నాయి. అందుకే, నేరస్థులైన రాజకీయ నాయకులను రాజకీయ పోరాటం నుండి దూరంగా ఉంచడానికి పార్లమెంటు ఒక యంత్రాంగాన్ని రూపొందించడం అత్యవసరమని అంటున్నారు నిపుణులు. అలాగే, రాజకీయాలను నేరస్థుల నుండి దూరంగా ఉంచడానికి ప్రజలు కూడా సహకారం అందించాలి. లేకపోతే.. త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం.. నేరస్థుల నిరంకుశత్వానికి బలైపోతుంది.

# గోషామహల్ నియోజకవర్గం పీల్‌ఖానా మహాదేవ్ ఆలయ భూమి ఆక్రమణపై హైదరాబాద్ కలెక్టర్‌కు వినతిపత్రం

## ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు భజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు



!! Jai Sri Ram !! Regd. No. 9970/2023 !! Jai Jai Sri Ram !!

**Bajrang Sena Telangana**

D.No. 3-2-870/3, 2nd Floor, VNR Complex, Opp. Tourist Hotel, Kachiguda Station Road, Hyderabad - 500 027. T.S. Cell : 8885556128

President : N.R. LAXMAN RAO, Cell : 8885556128 | Vice President : SRINIVAS GUPTA, K. VIJAY RAGHAV KUMAR, SIVAR SANJAY KUMAR, ALLURI VIKAS VARMA | General Secretary : T. SHIVA KUMAR - 8285553335, TAKUR VIKAS SINGH

State Mahila Presdent : K.S. VANI
State Mahila Vice President : M. SWAPNA
Advisor : VINAY TIWARI
State Joint Secretary : SUNIL AGARWAL
City President : MANOJ MOGALGIDDI
City Gen. Secretary : S. NARESH
City Joint Secretary : RAMESHWAR MISHRA
Organising Secretary : M. SURENDER SURANA
Treasurer : N.R. BHARATH KUMAR
Executive Members : PRAVEEN KUMAR, SANJAY DYAMA, ASHISH VYAS
Office Incharge : ABHINAY TIWARI

Date : 03.03.2025

To
The District Collector
Hyderabad.

ప్రజావాణి జిల్లా కలెక్టర్ కార్యాలయం హైదరాబాద్ 03/03/25 N.R. Laxman Rao Endowment Lands

Sir !

**Subject ;** Mahadevi Temple –Feelkhana- (Souramwada) extent : 1860 sq. yards : -Illegal Construction into Endowment Lands –M/s Pranav Builders –Encroaching the said Lands in the registered name M/s Bageecha Sundar Complex . Immediate Actions required . Reg. Req.

I, Sri N R Laxman Rao, Bajrang Sena , Telangana State President , do hereby bring to your kind notice that I had earlier complained the same to the concerned officer ACP Sri Balaji and Surekha , Inspector (both holding the responsible designations in the Endowment Department ) , even the concerned MRO Nampally , these complaints were being reaching them for the past one year , and this protest into halting the illegal constructions carried out by the said M/s Pranav Builders who dare to encroach the Endowment Lands , even these contractors were warned by the Nampally Criminal Court to stop the constructions and the GHMC

DHARAM KE SANMAN ME BAJRANG SENA MAIDAN ME
!! Jai Sri Ram !!




**గోషామహల్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:** ఎన్.ఆర్. భజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు లక్ష్మణ్ రావు, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఐఎఎస్, గోషామహల్ నియోజకవర్గం పీల్‌ఖానా వద్ద ఉన్న మహాదేవ దేవాలయానికి సంబంధించిన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సమావేశంలో లక్ష్మణ్ రావు ఆలయ భూమిలో ప్రణవ్ బిల్డర్స్ అక్రమ నిర్మాణాలు చేపట్టారని, ఇది ఎండోమెంట్ ఆస్తిని కలెక్టర్‌కు వివరించారు. ఎండోమెంట్ ట్రిబ్యునల్ కోర్టు కేసు నెం. 2/2017లో నిర్మాణం చట్టవిరుద్ధమని బిల్డర్ ఇప్పటికే అంగీకరించారని ఆయన దృష్టికి తెచ్చారు. అనధికార నిర్మాణంలో రెండు సెల్లార్ అంతస్తులు, ఆరు అదనపు అంతస్తులు మరియు ఒక పెంట్‌హౌస్ ఉన్నాయి.

ఈ కేసు ఇంకా ఎండోమెంట్ కోర్టులో విచారణలో ఉన్నప్పటికీ, బిల్డర్ ఇప్పటికే కొన్ని ఫ్లాట్లను విక్రయించి, చట్టపరమైన మరియు మతపరమైన హక్కులను మరింత ఉల్లంఘించారు. ఇకనైనా అక్రమ విక్రయాలు జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆలయ భూములను స్వాధీనం చేసుకోవాలని భజరంగ్ సేన తెలంగాణ కోరింది.

ఈ విషయాన్ని ప్రాధాన్యతా అంశంగా పరిగణించి, ఆలయ ఆస్తుల పవిత్రతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పాలకమండలిని కోరుతున్నాము.

# ఆన్లైన్ సెంటర్ లే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ఐదుగురిపై కేసు నమోదు, నాలుగురు అరెస్ట్, ఒకరు పరారీ.

**ఐదుగురు నిందుతులపై దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పిలో నమోదు అయిన 54 పిటిషన్లలో 30,0000/- లక్షలకు పై మోసాలు..**

**ఆరు మొబైల్ ఫోన్స్ స్వాధీనం.**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్నసిరిసిల్ల జిల్లా,మార్చ్-3 (ప్రజాబలం ప్రతినిధి)**

నిందుతుల వివరాలు..

A1)దాసరి మురళి %హా/శీ%. రాజేశం %ఖుస్త్రవ 45ఎ%, భివండి, మహారాష్ట్ర(వేదిర , రామడుగు మండలం, కరీంనగర్ జిల్లా).పరారీ

A3) విలేష్ పటేల్ %హా/శీ%. అశ్విన్ 30 సంవత్సరాలు, కులం సాధారణ వృత్తి డ్రైవర్, 356-2 మనుభాయ్ బిల్డింగ్ లాహోటి కాంపౌండ్ కళ్యాణ్ రోడ్ భివాండి.

A2)చిరాగ్ రమేష్ పెథాడ్ పేటాడ్ %హా/శీ%. రమేష్ పెథాడ్ 25 సంవత్సరాలు, కులం జనరల్, వృత్తి %ఖుఎంబఅస్త్ర% మొబైల్స్ ప్రమోటర్,భివాండి.

A5) జితేంద్ర సోమాభాయ్ %హా/శీ%. సోమాభాయ్ 43 సంవత్సరాలు, కులం జనరల్, వృత్తి రవాణా(ప్రైవేట్),భివండి.

A4 నీలేష్ జై సింగ్ %హా/శీ%. జై సింగ్ 34 సంవత్సరాలు, కులం %దీజ%, వృత్తి నీటి సరఫరాదారు, శంకర్ మందిర్ సోనార్ వాడ పద్మ నగర్, భివాండి.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.మహారాష్ట్ర భివండి కి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి భివండి లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించుకుంటు వచ్చిన డబ్బుతో జీవనం కోసాగించగా విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని భివండి కి చెందిన తన స్నేహితులు అయిన విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అనే వ్యక్తులతో కలసి ఒక ముఠాగా ఏర్పడి మురళి అనే ఆన్లైన్ సెంటర్ లను లక్ష్యంగా చేసుకొని మొదటగా ఆన్లైన్ సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనని తను ఒక ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకుని నాకు రోజు వారిగా నాకు ఆన్లైన్ లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి నేను మా వారితో నగదు డబ్బులు పంపిస్తాను నాకు ఆన్లైన్ ట్రాన్సఫర్ చేయాలని నమ్మించి విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ ల అకౌంట్ లోకి వెళ్లేలా ప్రణాళిక చేసుకొని వారి అకౌంట్ లోకి వచ్చిన నగదు ను ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడటం జరుగుతుంది.

నేరం చేసిన విధానం.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో గల ఒక ఆన్లైన్ సెంటర్ ను, సిరిసిల్లలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి అనే నిందుతుడు అగ్రహారం నందు గల ఆన్లైన్ సెంటర్ కు సంబంధించిన చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన ఇనుకొండ మహేష్ అనే వ్యక్తికి ఫోన్ ద్వారా తను సిరిసిల్ల సివిల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న డాక్టర్ రాజిరెడ్డి అని పరిచయం చేసుకొని ఫోన్లో మాట్లాడి మీ షాపులో డబ్బులు చేతికిస్తే నా అకౌంట్ కు కమిషన్ తీసుకుని మనీ ట్రాన్సఫర్ చేస్తారా అని అడుగగా ఇనుకొండ మహేష్ అలాగే చేస్తాను అని ఒప్పుకున్నాడు.మురళి అనే వ్యక్తి మహేష్ తో ఒక వ్యక్తిని పంపిస్తాను అతను వచ్చి నీకు డబ్బు ఇస్తాడని చెపుతాడు.

ఇదే విధంగా దాసరి మురళి అనే నిందుతుడు సిరిసిల్ల కు చెందిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు చెందిన యజమానికి ఫోన్ చేసి డిగ్రీ కాలేజ్ రాజిరెడ్డి సార్ గా పరిచయం చేసుకున్నాడు. ఫోన్లో అతనితో 110 బిర్యానీలు పార్సెల్ రేపటి కోసం ఆర్డర్ కావాలి అని అడగగా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ అతను అడ్వాన్స్ పంపించండి సార్ అని చెప్పాడు.దాసరి మురళి అగ్రహారం డిగ్రీ కాలేజ్ ఎదురుగా మహేష్ అనే అతను ఆన్లైన్ సెంటర్ కు వెళ్లి ఫోన్ చేయండి అతనికి నేను చెప్తాను అతడు మీకు అడ్వాన్స్ గా 5000 రూపాయలు ఇస్తాడు అని చెప్పాడు. ఆ విధంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ అతను ఇనుకొండ మహేష్ యొక్క ఆన్లైన్ సెంటర్ కు వెళ్లి నిందితునికి ఫోన్ చేసి వినుకొండ మహేష్ కి ఇవ్వగా నిందితుడు చెప్పినట్లుగా అతడు ఒకసారి 25000 మరొకసారి 40 వేల రూపాయలు మొత్తం 65 వేల రూపాయలు నిందితుడు చెప్పిన అకౌంట్ కి గూగుల్ పే ద్వారా ట్రాన్సఫర్ చేశాడు. 65000 అతను చెప్పిన నెంబర్ కి ట్రాన్సఫర్ చేసిన తర్వాత 65,000 ఇవ్వమని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ అతను మహేష్ ని అడుగగా, అతను దీనికి బదులుగా మీరే నాకు 5000 ఇవ్వాలి కదా బిరియాని ఆర్డర్ కోసం అని చెప్పగా ఇద్దరు మోసపోయారు అని గ్రహించి వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వేములవాడ పట్టణ పోలీస్ వారు కేసు నమోదు చేసి వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,సైబర్ సెల్ టీం జునైద్, గంగి రెడ్డి,మహేష్, వేములవాడ పట్టణ ఎస్.ఐ ప్రేమనందం, సంపత్ లతో స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా ఈ రోజు భివండిలో నాలుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగిందని,పరారీలో ఉన్న దాసరి మురళి అనే వ్యక్తిని త్వరలో పట్టుకోవడం జరుగుతుదన్నారు. ఈ ఐదుగురు నిందుతులు దేశవ్యాప్తంగా %చీజక్రా% లో 54 ఫిర్యాదులలో 30 లక్షలకు పై మోసాలకు పాల్పడం జరిగిందని,వీరిపై ఇంకా 100 కి పైగా ఫిర్యాదులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ఐదుగురు నిందుతులను వెనుక ఉండి ప్రధాన పాత్ర పోషించిన గుజరాత్ రాష్టానికి చెందిన కీలక నిందుతున్నీ పట్టుకోవడానికి స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి త్వరలో పట్టుకోవడం జరుగుతుంది. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,సైబర్ సెల్ టీం జునైద్, గంగి రెడ్డి,మహేష్, వేములవాడ పట్టణ ఎస్.ఐ ప్రేమనందం, సంపత్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.మీడియా సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ ప్రేమనందం, సైబర్ ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు గంగిరెడ్డి, మహేష్, సంపత్ పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధులు రాకుండా ముందస్తు నివారణ చర్యలు

కౌతాళం రైతుకు ఆసరాగా నిలిచే పాడి, పశువులు ఎంతో దోహదపడుతుందని వాటికి గాలి కుంటూ వ్యాధులు రాకుండా ప్రబలకుండా ముందస్తు నివారణ చర్య భాగంగా ఫుడ్ అండ్ మౌత్ వ్యాక్సిన్ వేస్తున్నామని పశు వైద్యులు జగదీష్ పేర్కొన్నారు. సోమవారం కౌతల మండల పరిధిలో వల్లూరు గ్రామంలో ఆవులకు ఎద్దులకు పశువులకు దూడలకుసిబ్బంది వాక్సినేషన్ వేశారు.. వారు మాట్లాడుతూ ఎద్దులకు ఆవులకు పశువులకు గాలుకుంటూ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవడం ఆనందకర విషయమని గాలుకుంటూ వ్యాధులు వచ్చిన పశువులు చాలా హీన స్థితిలో బాధపడుతూ ఉంటాయని నోటిలో పుండ్లు కాళ్లకు గాయాలు అవడం కొన్ని పశువులు చనిపోవడం చాలా బాధాకర విషయమని ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలుగా తీసుకోవడం చాలా మంచి విషయం అని టిడిపి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు అడిగొప్ప గౌడ్ పేర్కొన్నారు. ఒక ఆవు ఒక ఎకరం తో సమానం అని ఇంట్లో ఆవులు పశువులు ఎద్దులు ఉంటే రైతుకు ఆసరాగా నిలస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్. రహీమ్ బాషా..పశు సిబ్బంది కూడా ఉన్నారు

## బెంగళూరు కేంద్రంగా వైసీపీ పాలిటిక్స్

విజయవాడ, మార్చి 3, ఆంధ్రప్రదేశ్ లో వైసీపీలో చేరికలకు అంతా సిద్ధమయినట్లు తెలిసింది. సీనియర్ నేతలు ఎక్కువ మంది వైసీపీ వైపు చూస్తున్నారు. ప్రధానంగా జగన్ కూడా తన కుటుంబ సభ్యులు రాజకీయంగా దూరం కావడంతో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా భావించే వారిని పార్టీలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. అది ప్రజల్లో మంచి సంకేతాలను పంపుతుందని, తనకు నైతికంగా బలం పెరుగుతుందని విశ్వసిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెరగకపోయినప్పటికీ శాసనసభ స్థానాలు యాభై వరకూ పెరుగుతుండటంతో సీనియర్ నేతల అవసరాన్ని గుర్తించి వారిని పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో కీలక సామాజికవర్గానికి చెందిన నేతలతో జగన్ టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. కొందరు నేతలు నేరుగా బెంగళూరుకు వెళ్లి కలిసి వస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీలో చేరితే ఖచ్చితంగా అధికారంలోకి రాగానే తగిన ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా జగన్ హామీ ఇస్తున్నట్లు సమాచారం. కొందరు సీనియర్ నేతలు రాజకీయాల పట్ల ఆసక్తి చూపకపోయినా, వారి వారసులను పార్టీలోకి తీసుకు వస్తే కొంత వరకూ ఫలితం ఉంటుందని అంచనాలు వేసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ఆయన బెంగళూరులోనే రివ్యూ చేసుకుంటూ ఆ నియోజకవర్గాల్లో బలమైన నేతలను పార్టీలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ లో వైఎస్ కు సన్నిహితులుగా ఉన్న వారు ప్రస్తుతం ఆ పార్టీలోనే ఉన్నా వారు సంతృప్తికరంగా లేరు. ఇది గమనించిన వైఎస్ జగన్ తూర్పు గోదావరి జిల్లాలోని ఒక మాజీ కేంద్ర మంత్రిని సంప్రదించినట్లు సమాచారం. సామాజికవర్గంతో పాటు క్లీన్ ఇమేజ్ ఉన్న ఆ నేతను పార్టీలో చేర్చుకుంటే అతి పెద్దదైన తూర్పు గోదావరి జిల్లాలో పార్టీ మరింత బలపడే అవకాశముందని భావిస్తున్నారు. ఆయన కూడా తనకు ఎంపీ టిక్కెట్ కావాలని కోరగా, అందుకు జగన్ ఓకే చెప్పినట్లు తెలిసింది. ఇప్పటికే పార్టీలో చేరిన సాకే శైలజానాథ్ ద్వారా మరికొందరు కీలక నేతలను పార్టీలో చేరేలా రాయబారం నడుపుతున్నట్లు సమాచారం అందుతుంది. బెంగళూరు నుంచే అంతా రెడీ చేసుకున్న తర్వాత ఫైన్ డే వారికి కండువా కప్పేయాలని జగన్ ఆలోచనగా ఉందంటున్నారు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలను తీసుకురాగలిగితే తనను టార్గెట్ చేసిన సోదరి వైఎస్ షర్మిలకు కూడా చెక్ పెట్టవచ్చని జగన్ వ్యూహంగా ఉంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు ఇప్పటికే వైసీపీవైపు రావడంతో పాటు ఆ పార్టీ గత మూడు ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రాకపోవడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ తన పార్టీకి మొన్నటి ఎన్నికల్లో నలభై శాతం ఓట్లు వచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావిస్తున్నట్లు తెలిసింది. అంతా సక్రమంగా జరిగితే జగన్ జిల్లాల పర్యటనలు ప్రారంభం అయ్యే ముందు పెద్దయెత్తున చేరికలు ఉంటాయని, అందుకోసం బెంగళూరు కేంద్రంగా భారీ ప్లాన్ ను జగన్ సిద్ధం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరి చూడాలి ఎవరెవరు ఫ్యాన్ పార్టీ వైపు వస్తారన్నది. కానీ ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లకు పైగానే సమయం ఉండటంతో ఇప్పుడే వస్తారా? మరికొంత కాలం వెయిట్ చేస్తారా? అన్నది చూడాలి.

## కాసులు కురిపిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 3,** రంగారెడ్డి జిల్లా ఆర్టీఏకు ఒక్కరోజే 37 లక్షలకుపైగా ఆదాయం వచ్చింది. టీజీ 07 పి 9999 రిజిస్ట్రేషన్ నెంబర్‌కు 9 లక్షల 87 వేల అత్యధిక ధరకు పలికింది. ఫిలిం స్టార్లు, డబ్బున్న బడ వ్యాపారులు, పెద్ద పెద్ద కంపెనీలు ఫ్యాన్సీ నెంబర్లను ఇష్టపడటం మనం చూస్తుంటాం. ఇప్పుడు ఫ్యాన్సీ నెంబర్లు కోసం మధ్య తరగతి వాళ్లు కూడా ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.తమ వాహనాలకు ఫ్యాన్సీ నెంబర్లు ఉంటే రీసెల్లో కూడా మంచి ధర వస్తుందని ఆలోచన చేస్తుంటారు.మణికొండలోని రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఆఫీస్‌కు ఒక్కరోజులోనే 37 లక్షల 29,690 రూపాయల ఆదాయం వచ్చింది. అది కూడా ఫ్యాన్సీ నెంబర్ల వేలం ద్వారా. స్వతహాగా ఫ్యాన్సీ నెంబర్ల కోసం జనం ఎగబడుతూ ఉంటారు. సెంటిమెంట్, జాతకరీత్యా, పేరు బలంతో ,సంఖ్యాబలంతో తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు తమకు కావాల్సిన సిరీస్‌లో తీసుకోవడం సాధారణంగా చూస్తూ ఉంటాం. అయితే ఆ నెంబర్లు ఫ్యాన్సీగా ఉంటే వాటికి అత్యధిక డిమాండ్ ఉంటుంది. కేవలం వాహనాలకే కాదు మొబైల్ నెంబర్లలో కూడా ఫాన్సీ నెంబర్ల కోసం ఎక్కువ డబ్బు చెల్లించి కొనుగోలు చేస్తుంటారు. అయితే మణికొండ లో ఉన్న రంగారెడ్డి జిల్లా ఆర్టీఏ ఆఫీస్ కి రోజు నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్లు వేలంపాట లో అంత ధనం వచ్చి పడిందిఅయితే టీజీ 07 పి 9999 నెంబర్ నీ ముప్ప ప్రాజెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ కొనుగోలు చేసింది. వేలంలో పాల్గొన్న ఈ సంస్థ ఆ నెంబర్ కి ఏకంగా 9,86,999 రూపాయలను వేలంలో పాడి సొంతం చేసుకుంది.

# మార్చ్ 8న జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను విజయవంతం చేయండి

### రాజీ మార్గమే రాజ మార్గం రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యస్.హెచ్.ఒ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 03**(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/ఈ నెల 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్-అదాలత్ ను పురస్కరించుకొని సోమవారం నాడు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్. మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న అన్ని కేసులలో ఇరువర్గాలు రాజీపడేలా వారికి అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పోయిన,హోల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు. ఇ-పెట్టి కేసులు మరియు మద్యం తాగి పట్టుబకడిన కేసులలో ఫైన్ అమౌంట్ చెల్లించే విధంగా చూడాలని అన్నారు. కానిస్టేబుల్ నుండి అధికారుల వరకు ప్రతి ఒక్కరు భాధ్యతగా వివాహరించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీ పడేలా చూడాలన్నారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని,అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకోవాలని ఎస్పీ సూచించారు,ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డియస్పీ వేణుగోపాల్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి,కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం.




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 3** జమ్మికుంట మండల పరిధిలోని విల్లాసాగర్, గంగ్రపల్లి, తనుగుల, వావిలాల, గ్రామాల మానేరు నది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా ఇసుకను తవ్వి రవాణా చేస్తున్న వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో వారు మాట్లాడుతూ మానేరు పారివాహక ప్రాంతం గ్రామ ప్రజలు, రైతులు, అక్రమంగా మానేరు నుండి ఇసుక తీయడం వలన భూగర్భ జలాలు అడుగంటి మానేరు వాగును అనుకొని ఉన్న రైతుల పంట పొలాలకు నీరు అందక పంట పొలాలు ఎండుతున్నాయని ఇప్పటికైనా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తవ్వకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు మా దృష్టికి మా పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.అక్రమంగా ఇసుకను తరలించే ట్రాక్టర్లు అతివేగంతో నడుపుతూ అనేక ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయని, ఈ మధ్యకాలంలో అతివేగం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈ మధ్యకాలంలో ఒక కుటుంబం పెద్ద చనిపోయి ముగ్గురు పిల్లలు అనాధలు అయ్యారని, వాహనాలను ఎలాంటి పేపర్లు లేకుండా, పేపర్లు ఉన్న ట్రాక్టర్ యజమాన్యం ఆర్టీఏ అధికారులు అతివేకంగా వెళ్లకుండా ట్రాక్టర్లకు లాకులు బిగించిన, ఆ లాకులను తొలగించి అధిక వేగంతో. టాక్టర్లను నడుపుతూ అనేక ప్రమాదాలకు కారణం అవుతున్నారని, ఈ విషయమై రైతులు స్వయంగా రెవెన్యూ అధికారులకు పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినా కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని చైర్మన్ అన్నారు. ఈ అక్రమ రవాణా పై జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ , ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్, నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకెళ్లి అక్రమంగా ఇసుకను తవ్వుతూ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాళ్ళ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. జమ్మికుంట మండల రెవెన్యూ అధికారులు పోలీస్ సిబ్బంది మైనింగ్ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు వారికి ప్రోత్సహిస్తున్నారు తప్ప అక్రమ ఇసుకను రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు అక్రమ రవాణా చేసే వారి పైన ఉక్కు పాదం మోపి రైతుల పొలాలు ఎండిపోకుండా, పొలాలకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే అతివేగంతో నడిపే ట్రాక్టర్లను గుర్తించి ఆ వాహనాలు సీజ్ చేయాలని వారు అధికారులను కోరారు.

# ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై చర్యలేవి

### విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

### డిఎంహెచ్వో కార్యాలయంలో ఏఓకి సిపిఎం వినతి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 03(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/ప్రజలు వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయిస్తూ ప్రాణాలు కోల్పోతున్న జిల్లా వైద్యాధికారులు పట్టించుకోవడంలేదని, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రశ్నించారు. ఈ రోజు జిల్లా కేంద్రం లోని జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో ధర్నా చేసి ఏవోకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వారం రోజుల వ్యవధిలో ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుంటూ ఇద్దరు మృత్యువాత పడటం చాలా బాధాకరమని అన్నారు. విచ్చలవిడిగా పెరుగుతున్న ప్రైవేటు హాస్పిటల్స్ కనీస సౌకర్యాలు లేకుండా,ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రోగులపట్ల నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రోగులపట్ల అమానవీయంగా ప్రవర్తిస్తూ ధనార్జన ధ్యేయంగా ప్రైవేటు హాస్పిటల్స్ పనిచేస్తున్నాయని అన్నారు. అనారోగ్యంతో హాస్పిటల్స్ వస్తున్న రోగులు మృత్యువాత పడి తిరిగి వెళుతుండడం కలచి వేస్తుందని అన్నారు. అనేక హాస్పిటల్స్ లలో అర్హత లేని డాక్టర్స్, సిబ్బందితో పని చేయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ పై కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,కృష్ణ, నాయకులు రమేష్ మల్లేశం, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నో ఫ్లయింగ్ జోన్ గా తిరుమల



తిరుమల, మార్చి 3, కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడు వెలసిన తిరుమల క్షేత్రం పవిత్రతను కాపాడేందుకు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి తిరుమల క్షేత్రానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో విధులు నిర్వహిస్తున్న అన్యమత ఉద్యోగులను పలువురిని రిలీవ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆలయ పవిత్రతను కాపాడేందుకు నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు టీటీడీ చైర్మన్ లేఖ రాశారు.ఆగమ శాస్త్రం ప్రకారం తిరుమలపై ఎటువంటి విమానాలు వెళ్లకూడదని పండితులు చెబుతుంటారు. అయినప్పటికీ పలుమార్లు విమానాలు ఆలయం పై చక్కర్లు కొట్టిన ఘటనలు సైతం చోటుచేసుకున్నాయి. తిరుమలకు సమీపంలో రేణిగుంట విమానాశ్రయం ఉన్న నేపథ్యంలో, ఇలాంటి ఘటనలు జరిగే అవకాశాలు ఉంటాయని కూడా స్థానికులు అభిప్రాయ పడే పరిస్థితి. కానీ ఆలయ పవిత్రతను కాపాడేందుకు తిరుమల ఆలయం పై నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఎప్పటి నుండో డిమాండ్ వినిపిస్తోంది. ఆలయం పై విమానం ఎగరడం అపచారంగా భక్తులు భావిస్తారు. అందుకే తిరుమలను నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించే దిశగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పవచ్చు.తాజాగా టీటీడీ చైర్మన్ బీ.ఆర్ నాయుడు ఇదే అంశానికి సంబంధించి కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. ఆ లేఖలో తిరుమల క్షేత్రాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని చైర్మన్ కోరారు. ఆగమశాస్త్రం ఆలయ పవిత్రత, భద్రతతో పాటు భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని ఆయన కోరారు. తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు, ముఖ్యంగా హెలికాప్టర్లు ఇతర వైమానిక కదలికలతో ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతుందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. తిరుమల యొక్క సాంస్కృతిక ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి నో ఫ్లయింగ్ జోన్ ప్రకటన ముఖ్యమైన అడుగు అవుతుందని లేఖలో చైర్మన్ పేర్కొన్నారు. అయితే చైర్మన్ లేఖపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తిరుమలను నో ఫ్లై ఫ్లయింగ్ జోన్ గా ప్రకటిస్తే ఎప్పటినుండో భక్తులు కోరుతున్న డిమాండ్ నెరవేరినట్లని చెప్పవచ్చు.ప్రతి నెలా మొదటి మంగళవారం స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. ఈ మేరకు తిరుపతి స్థానికులకు మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఉదయం 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సిందిగా టీటీడీ విజ్ఞప్తి చేసింది. కాగా ఈనెల 4 వ తేదీన స్థానిక భక్తులకు శ్రీవారి దర్శనభాగ్యం కల్పించనున్నారు.

# గెట్ టు గెదర్ హర్ వెల్ బీయింగ్ కార్యక్రమం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**భారతీయ మహిళల్లో హెచ్ఐవీ సంబంధిత క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని వైద్యులు మహితా రెడ్డి , పద్మిని శిల్ప తెలిపారు. హైదరాబాద్ తాజ్ డెక్కన్ హోటల్ లో అపోలో క్రెడిల్ చిల్డ్రన్ హాస్పిటల్ ఎంఎస్డీ ఫార్మా సంస్థతో కలిసి గెట్ టు గెదర్ హర్ వెల్ బీయింగ్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ముందస్తున్న స్క్రీనింగ్ ,నిరోధక చర్యలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందుగానే హెచ్పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు.

# భారత స్టాక్ మార్కెట్ కు ఏమైంది



ముంబై., మార్చి 3, (న్యూస్ పల్స్) భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో బీఎస్ఈ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఐఇఎ ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ a అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, ఎఇచీ, ఫీఫీ కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ.41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ.40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది.గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ.17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ.4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ.1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్ఇ మార్కెట్ క్యాప్ రూ.29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. డిసెంబర్ నెలలో సెన్సెక్స్ 1,663.78 పాయింట్లు లేదా 2.08 శాతం పడిపోయింది. నిఫ్టీ 486.3 పాయింట్లు అంటే 2.01 శాతం క్షీణించింది. జనవరి నెలలో క్షీణత కాలం కనిపించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ గణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు. కానీ ఆర్థిక వృద్ధి మందగించడం, ఆదాయాలు బలహీనంగా ఉండటం, విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది.భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ.1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని ఊఆఇ డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ.47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ.52,544 కోట్ల విలువైన నికర కొనుగోళు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి. ఓఆఇ ఆసియా మాజీ జపాన్ సూచీ 1.21 శాతం పడిపోయింది. వాల్ స్ట్రీట్‌లో ఎన్విడియా బలహీన ఫలితాల తర్వాత ఈ క్షీణత వచ్చింది. మాగ్నిఫిసెంట్ సెవెన్ మెగా-క్యాప్ కంపెనీలతో సహా ఎన్విడియా ఆదాయ నివేదిక తర్వాత ఎఇ స్టాక్‌లు కూడా అమ్ముడయ్యాయి. ఈ కథనం రాసే సమయానికి, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 3.2 శాతం పడిపోయింది. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, టెక్ మహీంద్రా, ఎంఫసిస్ అత్యధికంగా 4.5 శాతం వరకు నష్టపోయాయి.ఇది కాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే నిర్ణయం కారణంగా మార్కెట్లో అనిశ్చితి నెలకొంది. కెనడా, మెక్సికో నుండి దిగుమతులపై 25 శాతం సుంకాన్ని డొనాల్డ్ ట్రంప్ గురువారం ప్రకటించారు. ఇది మార్చి 4 నుండి అమల్లోకి వస్తుంది. దీంతోపాటు, ట్రంప్ చైనా వస్తువులపై 10 శాతం సుంకం విధించారు. యూరోపియన్ యూనియన్ నుండి వచ్చే సరుకులపై 25 శాతం సుంకం విధిస్తానని హామీ ఇచ్చారు. దీని కారణంగా మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది.భారత స్టాక్ మార్కెట్ పతనంలో చైనా పాత్ర కూడా ముఖ్యమైనది. గత నెలలో తీవ్ర క్షీణత తర్వాత చైనా మార్కెట్లో పెట్టుబడులు పుంజుకున్నాయని బోఫా సెక్యూరిటీస్ తెలిపింది. కాగా, భారత మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారుల పెట్టుబడులు రెండేళ్ల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి. అక్టోబర్ 2024 నుండి, భారతదేశ మార్కెట్ క్యాప్ 1 ట్రిలియన్ డాలర్లు తగ్గింది. అయితే చైనా మార్కెట్ క్యాప్ 2 ట్రిలియన్ డాలర్లు పెరిగింది. నిఫ్టీలో 1.55 శాతం క్షీణతకు భిన్నంగా, చైనా హ్యాంగ్ సెంగ్ సూచీ కేవలం ఒక నెలలోనే 18.7 శాతం పెరిగింది. మార్కెట్ ప్రస్తుతం దిద్దుబాటు స్థితిలో ఉందని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. కాబట్టి ఏదైనా కొత్త పెట్టుబడి పెట్టే ముందు, కంపెనీ ప్రాథమికాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, మీ నిపుణుల సలహా తీసుకున్న తర్వాత మాత్రమే పెట్టుబడి పెట్టండి.

## సైలెంట్ గా సైడ్ అయిపోయిన సీదిరి

శ్రీకాకుళం, మార్చి 3,మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు.. సిద్ధాంత పరమైన విమర్శల కంటే.. వ్యక్తిగత విమర్శలతోనే ఎక్కువ ఫేమస్ అయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషపై గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఫస్ట్ టైం గెలిచినప్పటికీ అప్పలరాజుకి సీఎం జగన్ ఐదేళ్లపాటు మంత్రిగా చేసే ఛాన్స్ ఇచ్చారు. కానీ గెలవడమే మొదలు అప్పలరాజు పలాసలో ప్రతీకార రాజకీయాలకు పాల్పడి, అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. అందుకే రీసెంట్ ఎన్నికల్లో 40,350 ఓట్ల మెజారిటీతో అప్పలరాజుపై.. గౌతు శిరీష అలవోకగా గెలుపొందారు.పలాస నగరం నడిబొడ్డున ఉన్న స్వాతంత్ర సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం తొలగించే ప్రయత్నం చేయడం అప్పట్లో వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ స్థలం ఆక్రమించి గౌతు లచ్చన్న విగ్రహం ఏర్పాటు చేశారనే నెపంతో.. అధికారుల సాయంతో విగ్రహాన్ని తొలగించేగించేందుకు ప్రయత్నించారనే వాదన కూడా ఉంది. అయితే కేవలం గౌతు శిరీషాపై అక్కసు తోనే.. సీదిరి ఆ పని చేయించారనే విమర్శలు వెల్లువెత్తాయి. అలానే కోడేలు చెరువు ప్రాంతాన్ని టీడీపీ నాయకులు ఆక్రమించి.. ఇళ్లనిర్మాణాలు చేశారంటూ నిర్మాణాలని తొలగించడంతో అప్పట్లో పెద్ద రచ్చే జరిగింది. నిర్మాణాల కూల్చివేతని నిరసిస్తూ.. లోకేష్ పలాస వస్తుండగా ఆయనను అరెస్ట్ చేయడం కూడా విమర్శలకు దారి తీసింది.ఇదంతా ఒక ఎత్తయితే? అప్పలరాజు పలాసలో ఆక్రమణలకు పాల్పడుతున్నారని అప్పట్లో గౌతు శిరీష ఆరోపణలు చేశారు. మంత్రి అయిన తరువాత భూముల ఆక్రమణలతో పాటు.. సూది కొండ, నెమలి కొండలను కూడా నిబంధనలకి విరుద్ధంగా తవ్వేశారని శిరీషా విమర్శలు గుప్పిస్తునే వచ్చారు. పలాస నియోజకవర్గంలో మంత్రిగా అప్పలరాజు చేసిన అభివృద్ధి ఏమిలేదని ఐదేళ్ల పాటు ఎద్దేవా చేసేవారు. దీంతో పలాసలో సీదిరి అప్పలరాజు.. గౌతు శిరీషాల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే వాతావరణం ఉండేదని టాక్ నడిచేది. తనపై చేస్తున్న ఆరోపణలను తట్టుకోలేక అప్పలరాజు శిరీషాని వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకు? ఆమె కొత్త ఇంటి నిర్మాణం సజావుగా జరగకుండా అడ్డంకులు సృష్టించారని టీడీపీ నేతలు ఫైర్ అవుతూనే ఉన్నారు. అంతటితో ఆగకుండా గౌతు శిరీషా పై సోషల్ మీడియాలో సైతం అసభ్యకరమైన పోస్టులు పెట్టించారని ఆరోపణలు ఉన్నాయివైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సీదిరి అప్పలరాజు తరచుగా మీడియా ముందుకు వచ్చే వారు. వైసీపీ పాలనపై పాజిటివ్‌గా స్పందించేవారు. అదే సమయంలో టీడీపీ, జనసేనలపై నిప్పులు చెరిగేవారు. అలాంటాయన ఇప్పుడు కొన్నాళ్లుగా ఆయన కనిపించడం లేదు. పలాస నియోజకవర్గంలోనూ ఆయన పేరు వినిపించడం లేదు. ఆయన కూడా కనిపించడం లేదు. ఎక్కడున్నారో కూడా చెప్పకుండా.. కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్నారు.నిజానికి ఎన్నికలకు ముందు, తర్వాత కూడా సీదిరి రాజకీయాలు జోరుగా సాగాయి. వరుస విజయాలతో ఆయన దూసుకుపోవాలని అనుకున్నా.. గత ఎన్నికల్లో సొంత సామాజిక వర్గం ఆయనకు దూరమైంది. ఆ తర్వాత ఒకటి రెండు సార్లు మీడియా ముందుకు వచ్చినా.. తర్వాత సైలెంట్ అయ్యారు. దీనికి కారణం వేరే ఉందని అంటున్నారు పరిశీలకులు. అప్పలరాజు మంత్రిగా ఉన్న చేసిన సమయంలో పాల్పడిన అక్రమాలపై ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టి పెట్టారంట. ఎక్కడ ఎంత మేరకు నిధులు దారిమళ్లాయన్న విషయంపై ఆమె కూపీ లాగుతున్నారంట. ఈ విషయాలు ఇంకా బయటకు పొక్కక ముందే.. మాజీ మంత్రి తనంతట తానే సైలెంట్ కావడం అనుమానాలకు తావిస్తోంది. ఎక్కడా ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేయడం కానీ.. నియోజకవర్గంలో ప్రెస్ మీట్లు పెట్టడం కానీ చేయడం లేదు. దీని వెనుక ఆయన భయపడుతున్నారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.మరోవైపు.. వైసీపీలోనూ.. సీదిరిని వ్యతిరేకిస్తున్న వర్గం.. ఈ విచారణ ఎంత త్వరగా జరిగితే అంత బాగుంటుందని కోరుకుంటుండడం గమనార్హం. అధికారంలో ఉన్నప్పుడు.. తమను పట్టించుకోలేదన్న ఆగ్రహంతో సీదిరిని పలాస వైసీపీ ఇన్చార్జ్‌గా తప్పించాలని వైసీపీ వర్గాలే డిమాండ్ చేస్తున్నాయి .. ఇలాంటి పరిస్థితుల్లోటీడీపీ ఎమ్మెల్యే గౌతు శిరీషకూడా .. సమయం చూసుకుని సిదిరిపై చర్యలకు పావులు కదుపుతుండటంతో ఆ డాక్టర్ కం పొలిటీషియన్ సైలెంట్ అయిపోయారంట. సదరు మాజీ మంత్రివర్యులు వైసీపీ నాయకులకు కూడా అందుబాటులో లేకుండా వ్యవహరిస్తున్నారట. మరి మున్ముందు ఆయన పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.

## ప్రజల చేతిలోనే ఆరువేల కోట్లు

ముంబై., మార్చి 3,నకిలీ కరెన్సీ, అసాంఘిక శక్తుల చేతుల్లో భారీగా నగదు నేపథ్యంలో కేంద్రం 2000 రూ.500, రూ.1000 నోట్లు రద్దు చేసింది. వాటి స్థానంలో కొత్తగా రూ.2 వేల నోట్లు ముద్రించింది. అయితే ఈ నోట్లు కూడా అక్రమాలకు కారణం అవుతుండడం, బ్లాక్ చేస్తుండడంతో 2023, మే 19న రూ.2 వేల నోట్లు ఉప సంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నోట్లు ఉన్నవారు బ్యాంకులో డిపాజిట్ చేయాలని తెలిపింది. ఆర్‌బీఐ లెక్కల ప్రకారం ఇప్పటికీ రూ.2 వేల నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2,000 నోట్లలో 98.18% (అంటే దాదాపు రూ. 3.49 లక్షల కోట్లు) బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. అయితే, ఇంకా ప్రజల వద్ద రూ. 6,471 కోట్ల విలువైన రూ. 2 వేల నోట్లు ఉన్నాయని ఆర్‌బీఐ తెలిపింది.

మొత్తం విలువ (మే 19, 2023 నాటికి): రూ. 3.56 లక్షల కోట్లు

తిరిగి వచ్చిన విలువ (మార్చి 1, 2025 నాటికి): రూ. 3.49 లక్షల కోట్లు (98.18%)

ప్రజల వద్ద మిగిలిన విలువ: రూ. 6,471 కోట్లు

ఈ రూ. 2 వేల నోట్లు ఇప్పటికీ చట్టబద్ధమైన కరెన్సీగా (లీగల్ టెండర్) కొనసాగుతున్నాయి. అంటే, వీటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చు లేదా బ్యాంకుల్లో జమ చేయవచ్చు. ప్రజలు ఈ నోట్లను ఆర్‌బీఐ 19 ఇష్యూ ఆఫీసులలో జమ చేయవచ్చు లేదా ఇండియా పోస్ట్ ద్వారా ఆర్‌బీఐ ఆఫీసులకు పంపి తమ బ్యాంక్ ఖాతాల్లో జమ చేయించుకోవచ్చు.రూ.2 వేల నోట్లు ఉప సంహరణ తర్వాత నోట్ల మార్పిడి లేదా డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం కల్పించింది. తర్వాత అక్టోబర్ 7 వరకు గడవు పొడిగించింది. ఆ తర్వాత ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే నోట్లు స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులకు చేరినట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఇప్పటికీ నోట్లు ఉన్నవారు రిజర్వు బ్యాంకు రీజినల్ ఆఫీజుల్లో లేదా పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపాలని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్పూర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగడ్, చెన్నై, గౌహటి, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లఖన్‌పూర్, ముంబై, నాగ్‌పూర్, ఢిల్లీ, పాట్నా, తిరువనంతపురంలోని ఆర్బీ ప్రాంతీయ కార్యాలయాల్లో డిపాజిట్ చేయవచ్చు.

## సూపర్ సిక్స్ సగం మందికి కట్...

## బడ్జెట్ కేటాయింపులపై అనుమానాలు

విజయవాడ, మార్చి 3, ఏపీలో ఎన్నికలకు ముందు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై విపరీతంగా ప్రచారం చేశారు. ఏపీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తామని వ్యాఖ్యానించారు. కూటమినేతల మాటలు నమ్మిన ప్రజలు తమ ఓట్లు వేసి గెలిపించారు. అప్పటిదాకా అధికారంలో ఉన్న వైసీపీని ప్రతిపక్షంలోకి కూడా పంపించకుండా ఏకపక్ష తీర్పు ఇచ్చారు. 11 స్థానాలకే వైసీపీని పరిమితం చేశారుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు వెంటనే జరిగిపోతుందని ప్రజలు భావించారు. కానీ ఇంతవరకు ఆ దిశగా అడుగులు వేయలేదు. మరోవైపు కేంద్రంలో టిడిపి, జనసేన ఎంపీలు కీలకంగా ఉన్న నేపథ్యంలో ఏపీకి గత బడ్జెట్లో వరాలు కురిసాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింది.. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం కాకుండా ఆగిపోయింది. ఇవి రెండు కూటమి ప్రభుత్వానికి కాస్త ఉపశమనం కలిగించాయి. ఇక ఇటీవలి బడ్జెట్లో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించింది. నిధుల కేటాయింపును కూటమి ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంది. ప్రజల సంక్షేమమే తనకు పరమావధి అని వ్యాఖ్యానించింది. కానీ కేటాయింపులు లెక్కల విషయంలో మాత్రం కూటమి ప్రభుత్వం సమర్థించుకోలేకపోతోంది. ఇక ఇదే క్రమంలో వైసీపీ నేతలు సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వాన్ని లెక్కలతో విమర్శిస్తున్నారు. అందులో ఒక వీడియో ఆలోచింపజేస్తున్నది.ట్విట్టర్లో పవర్ రేంజర్ ట్రోల్స్ అనే ఐడీలో ఒక వీడియో తెగ సందడి చేస్తోంది.. దానికి " కూటమిని నమ్ముకున్న వాళ్ళ ముఖచిత్రం ఏమిటో" అనే ట్యాగ్ లైన్ ను జత చేశారు. ఆ వీడియోలో ఓ వ్యక్తి ఏపీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ను లెక్కలతో సహా విమర్శిస్తున్నాడు. " ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడికి వెళ్లే విద్యార్థులు 87, 42,000 మంది. ఇందులో 2,42,000 మందిని అనర్హులుగా ప్రకటిస్తే.. 85 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వాల్సి ఉంటుంది. వీరందరికీ అమ్మ ఒడికిగానూ ?15000 చొప్పున ప్రతి ఏడాది ?12, 750 కోట్ల పైచిలుకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటి కోసం ప్రభుత్వం ?9,400 కోట్ల బడ్జెట్ మాత్రమే కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 54 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరందరికీ ఏటా 20వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తే.. ?10,800 కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ?6,300 కోట్లు.. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కోటి 53 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 23 లక్షల కనెక్షన్లను పక్కనపెట్టినా కోటి 30 లక్షల కనెక్షన్లకు.. వీటికి ప్రభుత్వం ఇచ్చే నగదు ఏటా ?3,500 కోట్లు. కానీ అలాట్ చేసిన బడ్జెట్ ?2,600 కోట్లు. ఇలా కోతలు పెట్టుకుంటూ పోతే.. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటి? జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరగలేదు కదా? జగన్మోహన్ రెడ్డి పరిపాలించిన ఐదు సంవత్సరాల కాలంలో రెండున్నర సంవత్సరాలు కరోనాకే పోయింది కదా. అయినప్పటికీ పథకాల అమలు నిలిపివేయలేదు కదా. మిగతా రెండున్నర సంవత్సరాల కాలంలోనూ బ్రహ్మాండంగానే పథకాలు అమలు చేశారు కదా. మరి ఇప్పుడు ఏమైంది? కరోనా రాలేదు.. లక్షల కోట్లు అప్పులు చేస్తున్నారు. ఇవన్నీ ఎక్కడికి పోతున్నాయి.

బడ్జెట్లో కోతలు పెడుతున్నారని" ఆ వీడియోలో వ్యక్తి ప్రశ్నించారు. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా గ్రూపులో తెగ ప్రచారం చేస్తున్నాయి. మరి దీనిపై టిడిపి నాయకులు ఏ విధమైన కౌంటర్ ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.

## రాహుల్ హత్యలో తెరపైకి కొత్త పేర్లు


విజయవాడ మార్చి 3, ఏపీలో సంచలనం సృష్టించిన, 2021లో జరిగిన పారిశ్రామికవేత్త కరణం రాహుల్ హత్య కేసులో సూత్రధారులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి అని పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ కోరాడ విజయ్‌కుమార్ ఆరోపించారు. హత్య చేయించింది తలశిల రఘురామ్, వెలంపల్లి శ్రీనివాస్ అని సంచలన ఆరోపణలు చేశారు.. ఆ కేసులో తాము నిర్దోషులమని, తమను కావాలనే ఇరికించారని అన్నారు. ఆ ఇద్దరు మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డితో కలసి ఫ్యాక్టరీ నిర్మాణానికి రాహుల్ రూ.40 కోట్లతో ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ హత్య జరగడానికి ముందు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి దగ్గర ఆ రూ.40 కోట్లు తీసుకున్నారని చెప్పారు. ఈ ఒప్పందంలో గొడవల కారణంగానే హత్య జరిగిందని పేర్కొన్నారు. హత్య డైరెక్షన్ మొత్తం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిదేనని.. పాల్గొన్నది, చేయించింది తలశిల రఘురామ్, వెల్లంపల్లి శ్రీనివాస్ అని ఆరోపించారు. ఈ సమాచారం సేకరించేందుకు తమకు చాలా సమయం పట్టిందన్నారు. ఈ హత్య చేసింది తాము కాదని నాటి సీఎం జగన్‌కు, హోంమంత్రికి వినతిపత్రాలు ఇచ్చామని గుర్తుచేశారు. హత్యలో పాల్గొన్నవారిని మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నాని పేర్కొన్నారు. తమ ప్రాణాలకు హాని ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఇన్వెస్టిగేషన్ మార్చాలని సత్యనారాయణ, విజయ్కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. రాహుల్ తండ్రి సైతం కేసును సీబీఐకి ఇవ్వాలని హైకోర్టులో రిట్ వేశారని, కేసును సీఐడీకి గానీ, సీబీఐకి గానీ ఇచ్చి పునర్విచారణకు ఆదేశించాలని కోరారు. పోలీసులు తమపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి ఆ వీడియోను ఆనాటి మంత్రులకు పంపారని ఆరోపించారు. తాము జైలు నుంచి వచ్చేసరికి ఈ కేసులోని వాస్తవాలను వైసీపీ నేతలు మాయం చేశారని ఆరోపించారు. వైసీపీ నేతలకు, ఆనాటి విజయవాడ సీపీ బత్తిన శ్రీనివాసులుకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణలను బయటకు తీస్తే నిజానిజాలు నిగ్గుతేలుతాయన్నారు. కేసు కోర్టు లో ఉంది కాబట్టి తాము ఎక్కువ మాట్లాడదలుచుకోలేదని, ఈ కేసులో పోలీస్ ఇన్వెస్టిగేషన్ తో పాటు ఈడీ, ఇన్కమ్ టాక్స్ కూడా ఇన్వెస్టిగేషన్ జరపాలని.. అప్పుడే రాహుల్ అతని తండ్రి ఆర్థిక పరిస్థితి తెలుస్తుందన్నారు. అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఒంగోలు జడ్పీ కాలనీకి చెందిన కరణం రాహుల్ కెనడాలో ఎంఎస్ పూర్తిచేసి, కొన్నాళ్లు అక్కడే ఉద్యోగం చేశారు. తిరిగొచ్చి విజయవాడకు మకాం మర్చారు. గతంలో తమ కుటుంబానికి పరిచయం ఉన్న కోరాడ విజయకుమార్‌తో పాటు, బొబ్బా రాహుల్ చౌదరి, బొబ్బా వెంకటేశ్వరరావులతో కలిసి కృష్ణా జిల్లా జి.కొండూరులో జిక్సిన్ సిలిండర్స్ పేరుతో కంపెనీ ఏర్పాటుచేశారు. ఇందులో రాహుల్, కోరాడ, స్వామికిరణ్, బొబ్బా రాహుల్ చౌదరి, అతడి తండ్రి వెంకటేశ్వరరావు కలిపి రూ.36 కోట్ల పెట్టుబడి పెట్టారు. దీనికి రాహుల్ ఎండీగా ఉన్నారు. ఆ తర్వాత వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. దీంతో భాగస్వాముల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే 2021 ఆగస్టు 18న రాహుల్ కారులో ఉన్న ఛార్జర్ వైరుతో గొంతు నులిమి హతమార్చారు. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన ఈ హత్యలో 14 మంది పాల్గొన్నారని విజయవాడ పోలీసులు తేల్చారు. ఈ కేసులో కోగంటి సత్యనారాయణ, విజయకుమార్ తోపాటు అనంత్ సత్యనారాయణ, జానీ, కోటి, బాబు, రవికాంత్ తదితరులను అరెస్ట్ చేశారు.

## కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ కేటీఆర్

హైదరాబాద్ కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్.. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యానించారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారు. గతేడాది 10 శాతం జీఎస్టీ వసూళ్లు నమోదయింది. కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు.

చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థికరంగంలో ఈ విధ్వంసం. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం. ప్రభుత్వ పెద్దల కమిషన్లు ఆకాశాన్ని అంటుతుంటే, రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరం. కేసిఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా అని అయన ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

# నేడు జాతీయ భద్రతా దినోత్సవం




జాతీయ భద్రతా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 4న నిర్వహించబడుతుంది. భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు.

పారిశ్రామిక కేంద్రమైన ముంబైలో 1962లో జరిగిన రాష్ట్ర కార్మిక శాఖామంత్రుల సమావేశంలో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలమీద చర్చ జరిగింది. ప్రమాదాల పట్ల కార్మికులలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం నుండి ఒక సంస్థ అవసరమని ఆ సభలో పాల్గొన్నవారు సూచించారు. 1965, డిసెంబరు నెలలో ఢిల్లీలో జరిగిన పారిశ్రామిక భద్రత తొలి సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఇతర సంస్థలు పాల్గొని జాతీయ, రాష్ట్రస్థాయిల్లో భద్రతామండలి ప్రారంభించాలని నిర్ణయించారు. 1966, మార్చి 4న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ భద్రతామండలి ఏర్పడింది. మండలి ప్రారంభమయిన మార్చి 4న ప్రతి సంవత్సరం జాతీయ భద్రతా దినోత్సవం జరుపబడుతుంది.

ఉద్యోగులు, కార్మికులు, ఇతర ప్రజలు భద్రత, ఆరోగ్య రక్షణను తమ జీవితంలో భాగంగా నిర్వర్తించుకునేలా చేయడం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. జాతీయ భద్రతా దినోత్సవం నిర్వహణ బాధ్యతను నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తీసుకుంటుంది.

భద్రత, ఆరోగ్యం, వాతావరణం అంశాలపై కార్మికుల్లో అవగాహన కల్పించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు.

పని వద్ద మరియు దాని చుట్టూ ఉన్న కమ్యూనిటీలలో భద్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సును ప్రోత్సహించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.

జాతీయ భద్రతా దినోత్సవం/భద్రతా వారోత్సవాల ప్రచారం ద్వారా అన్ని రంగాలలో భద్రతా అవగాహనను వ్యాప్తి చేస్తారు.

# ఎఫ్ టీఎల్ నిర్ధారణ కోసం కమిటీ

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 3,** చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పడిన హైడ్రా.. అక్రమార్కుల పాలిట సింహస్వప్నంగా మారింది. అయితే.. హైడ్రాను బూచిలా చూపి.. కొంత మంది కొత్త దందాలు మొదలుపెట్టారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్టీఎల్ విషయంలో అయోమయం నెలకొనగా.. దాన్నే ఆసరాగా చేసుకుని అమాయకులను మరింత భయపెట్టి అందినకాడికి దండుకుంటున్నారు.

అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ సరిహద్దుల నిర్ధారణ పేరుతో జరుగుతున్న దందాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద చెరువు ముంపు బాధితుల జేఏసీ పేరుతో.. కొంతమంది దందాలకు పాల్పడుతున్నారని.. రసీదులు, వాట్సాప్ మెస్సెజ్‌ల ఆధారాలతో సహా స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన రంగనాథ్.. సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పెద్ద చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణపై హైడ్రా చేస్తున్న కసరత్తును ఆసరాగా తీసుకుని.. ఎవరైనా దందాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. నీట మునిగిన లే ఔట్ ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దందాలకు పాల్పడుతున్న వారిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బాధితులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు. అలాంటి వారిపై హైడ్రా నుంచి కూడా కేసులు పెట్టాలని అధికారులను రంగనాథ్ ఆదేశించారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని రంగనాథ్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు.. 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయంపై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని రంగనాథ్ తెలిపారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందని పేర్కొన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్టీఎల్ నిర్ధారించనున్నట్టు రంగనాథ్ తెలిపారు. అమీన్‌పూర్ చెరువులో నీట మునిగిన ప్లాట్ల యజమానులు ఎవరినీ ఆశ్రయించాల్సిన పని లేదని ఈ సందర్భంగా కమిషనర్ స్పష్టం చేశారు. దాదాపు 95 ఎకరాలుండే చెరువు 450 ఎకరాలకు ఎలా విస్తరించిందనే విషయమై హైడ్రా లోతైన విశ్లేషణ చేస్తోందని... ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో కూడా ఉందన్నారు. గ్రామ రికార్డులు, సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇమేజీలతో సరిపోల్చడమే కాకుండా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ పూర్తి చేస్తామని కమిషనర్ చెప్పారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కళాశాలలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుందన్నారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. నిష్పక్షపాతంగా... ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్( ఫుల్ ట్యాంక్ లెవెల్) నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక పట్టాలని సూచించారు. నీట మునిగిన లే ఔట్ల ప్లాట్లను కాపాడేందుకు ఖర్చు అవుతుందని ఎవరైనా దందాలు చేస్తే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీలో సభ్యులు కావాలంటే రూ. వేయి చెల్లించాలని.. తర్వాత గజానికి రూ. 500లు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వ శాఖలలో సర్దుబాట్లు చేయాల్సి ఉంటుందని చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపు బాధితుల – జేఏసీ ఛైర్మెన్ గా పరిచయం చేసుకుంటూ.. ఏకంగా ఒక రసీదు పుస్తకాన్ని ప్రచురించి.. చిరునామా(నందూరి) సత్యనారాయణ ఈ దందాలకు పాల్పడుతున్నారని బాధితులు వాపోయారు. జేఎన్‌టీయూ, ఐఐటీ కాలేజీలకు చెందిన వారి భాగస్వామ్యంతో ఒక కమిటీని వేసి ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని రంగనాథ్ తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. నిష్పక్షపాతంగా ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా అమీన్‌పూర్ చెరువు ఎఫ్టీఎల్ నిర్ధారణ జరుగుతుందని.. అప్పటి వరకూ ఓపిక

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

నల్గోండ వరంగల్ –ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం అయ్యాయి. ఎన్నికల పరిశీలకులు ,రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ,పర్యావరణ మరియు అటవీ,సైన్స్‌డటెక్నాలజీ శాఖ అహ్మద్ నదీమ్ , జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి , వరంగల్–ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లు తెరిచి లెక్కింపు ప్రదేశానికి బ్యాలెట్ బాక్సులను తరలించారు.

# నీటి సమస్యలకు జలమండలి చెక్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 3,** హైదరాబాద్ నగరంలో సమ్మర్ టెన్షన్ మె?దలైంది. ఎండా కాలం వచ్చిందంటే చాలా ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. గతేడాది ట్యాంకర్లతో కొందరు నీటికి తెప్పించుకున్నారు. ఈ ఏడాది కూడా పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. ఇప్పుడే ట్యాంకర్లతో నీటిని తెప్పించుకున్నారు. కొందరు అధిక డబ్బులు చెల్లించి మరీ ట్యాంకర్లతో నీటిని తెప్పించుకుంటున్నారు. అయినా కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఉంటుంది. బస్తీల్లో అయితే నీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జలమండలి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని తరలించేందుకు ప్రస్తుతం ఉన్న కాండ్యూట్‌కు సమాంతరంగా మరో పైపులైను ఏర్పాటుకు రెడీ అయ్యారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి అదనంగా నీటిని తీసుకునేందుకు వీలుగా సమాంతరంగా కొత్త పైపులైన్‌ను ప్రతిపాదించారు. దాదాపు 14.5 కిలోమీటర్ల పొడవున కొత్త పైపులైన్ వేయడానికి జలమండలి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు వందేళ్ల క్రితం ఉస్మాన్‌సాగర్ నుంచి రోజుకు 25 ఎంజీడీల నీటిని తరలించే సామర్థ్యంతో పాత కాండ్యూట్‌ను నిర్మించారు. అప్పటి నుంచి నగర అవసరాలకు కాండ్యూట్ ద్వారా నీటిని తరలిస్తున్నారు. ముందుగా ఆసిఫ్‌నగర్ ఫిల్టర్ బెడ్స్‌కు నీరు చేరుతుంది. అక్కడ జలాలు ఫిల్టర్ చేసి ఆ తర్వాత నగరంలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. కాండ్యూట్ పాతది కావడంతోపాటు దానికి లీకేజీలు భారీగా ఏర్పడ్డాయి. ప్రస్తుతం జలమండలి కాండ్యూట్‌కు మరమ్మతులు చేస్తోంది. రిపేర్లు పూర్తయి లీకేజీలను అరికడితే అదనంగా మరో రెండు ఎంజీడీల నీరు నగరవాసుల అవసరాలకు అందుబాటులోకి వస్తుంది. పాత కాండ్యూట్‌ను కొనసాగిస్తూనే.. కొత్తగా ఉస్మాన్‌సాగర్ నుంచి మరో పైపులైన్ అంశాన్ని మంచి అవకాశంగా జలమండలి భావిస్తోంది. కొత్తగా నిర్మించే పైపులైన్‌ను ఇప్పుడున్న సామర్థ్యంతోనే ఏర్పాటు చేయాలా.. సామర్థ్యం పెంచాలా? అంశంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉస్మాన్‌సాగర్ నుంచి గ్రావిటీ ద్వారా సరఫరా కానుండటంతో అతి తక్కువ వ్యయంతో హైదరాబాద్ నగరానికి నీరు అందుబాటులోకి రానుంది. ఇదే జరిగితే సమ్మర్‌లో నీటి కష్టాలు తీరనున్నాయి.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...?



**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** మార్చి 3, తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే అధికార ప్రతిపక్ష నేతల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయోనన్న ఆసక్తి నెలకొనగా.. ఇలాంటి సందర్భంలో అనూహ్య పరిణామం నెలకొంది. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై హస్తం పార్టీ వేటు వేసింది. పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేసింది. గత కొంతకాలంగా బీసీ నినాదం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న వేదిక దొరికినప్పుడల్లా సొంత పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలతో నిందిస్తుండటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటు.. రేవంత్ రెడ్డి సర్కార్ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే రిపోర్టుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటమే కాకుండా.. ఆ నివేదికను కాల్చేయటం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో.. పార్టీ నాయకత్వం మల్లన్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయటమే కాకుండా క్షమశిక్షణా చర్యల కింద అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇంతవరకు అందరూ ఊహించిందే. కానీ.. ప్రస్తుతం బీసీ రాగం ఎత్తున్న తీన్మార్ మల్లన్న తర్వాత ఏం చేయబోతున్నారు.. ఎలాంటి రాజకీయ ముందడుగు వేయనున్నారన్నది తెలంగాణ పాలిటిక్స్‌లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. గత కొంత కాలంగా తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతుందని సోషల్ మీడియాలో జోరుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో తీన్మార్ మల్లన్న సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించనున్నారా.. లేదంటే మరేదైనా పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారా అన్నది ఉత్కంఠగా మారింది. అయితే.. అన్ని పార్టీల్లోనూ ఉన్నత కులస్థులే ఉన్నారని.. బీసీలకు ప్రాతినిధ్యం లేకుండా పోతోందంటూ ప్రతిసారి తన గళాన్ని వినిపిస్తున్న తీన్మార్ మల్లన్న.. బీసీ నినాదంతో కొత్త పార్టీ పెట్టనున్నారన్న అభిప్రాయాలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. ఇందుకు బలం చేకూర్చేలా.. ఇప్పటికే "అవసరమైతే బీసీలంతా కలిసి ఓ పార్టీ పెడతాం" అంటూ ఆర్. కృష్ణయ్య, వట్టే జానయ్య లాంటి బీసీ సీనియర్ నాయకులు బహిరంగంగానే ప్రకటనలు చేశారు. దీంతో.. బీసీ నాయకులందరినీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు నడుం బిగించిన తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ పెట్టే దిశగానే అడుగులు వేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు జనాలు. అయితే.. గత కొంతకాలంగా తెలంగాణ రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. గత నెలలో నిర్వహించిన వరగంల్ బీసీ సభలోనే తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ ప్రకటిస్తారన్న ప్రచారం జోరుగా సాగింది. అయితే.. ఆ ప్రచారం మాత్రం నిజం కాలేదు. కాగా.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తనను సస్పెండ్ చేయటంతో.. ఇక ఎలాంటి అడ్డంకులు లేవని.. కొత్త పార్టీ పెట్టటం ఖాయమంటూ ఆయనకు మద్దతిచ్చే వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. బీసీ నినాదం వల్లే కాంగ్రెస్ పార్టీ మల్లన్నను సస్పెండ్ చేసిందని.. బీసీల మద్దతు ఆయనకు ఇప్పటికే కావాల్సినంత వచ్చిందని చెప్తున్న ఆయన మద్దతుదారులు.. కొత్త పార్టీ పెట్టేందుకు ఇదే సరైన సమయమని అభిప్రాయపడుతున్నారు. అయితే.. బీసీ సంఘాల నాయకులతో చర్చించిన తర్వాతే తన రాజకీయ భవిష్యత్‌పై మల్లన్న అధికారికంగా ప్రకటన చేయనున్నారన్న టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే.. మరో ఆసక్తికర చర్చ కూడా సోషల్ మీడియాలో నడుస్తోంది. తీన్మార్ మల్లన్న గతంలో బీజేపీలో చేరగా.. కొన్ని కారణాల వల్ల బయటికి వచ్చి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో దోస్తీ కట్టిన విషయం తెలిసిందే. అయితే.. గత కొంతకాలంగా బీసీ నినాదాన్ని గట్టిగానే వినిపిస్తున్న బీజేపీ పార్టీలోకి.. తీన్మార్ మల్లన్న మళ్లీ వెళ్లే అవకాశం కూడా లేకపోలేదన్న టాక్ వినిపిస్తోంది. ఇది ఒక వాదన అయితే.. తీన్మార్ మల్లన్న తెలంగాణ టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారన్న ఆసక్తికర టాక్ నడుస్తోంది. కొంతకాలంగా తెలంగాణలో టీడీపీ యాక్టివ్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తుండగా.. సరైన నాయకుడు ముందుకు రావటం లేదు. అయితే.. టీడీపీ ముందు నుంచి బీసీల పార్టీగా పేరున్న నేపథ్యంలో.. రాష్ట్ర అధ్యక్షుడి పదవి కూడా ఖాళీగానే ఉండటంతో.. తీన్మార్ మల్లన్నకు ఇది కలిసొచ్చే అంశమేనన్న విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న? తనదైన శైలిలోనే ముందుకెళ్లే ప్రయత్నం చేశారు. బీసీ నినాదాన్ని బలంగా వినిపించే దిశగా అడుగులు వేశారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ?. పలువురు నేతల తీరును సూటిగా ప్రశ్నించటం మొదలుపెట్టారు. కొన్ని వేదికలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయటంతో? తీన్మార్ మల్లన్న వ్యవహారం కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. వచ్చేది బీసీ రాజ్యమేనని? ఇందుకోసం ఎక్కడివరకైనా పోరాటం చేస్తామంటూ ప్రకటనలు కూడా చేశారు. ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన కులగణన వివరాలను తీన్మార్ మల్లన్న తీవ్రంగా వ్యతిరేకించారు. బీసీల లెక్కలను తక్కువ చేసే కుట్ర జరిగిందని.. కేసీఆర్ చేసిన సర్వేనే కరెక్ట్ అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఆ నివేదికను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఇక వరంగల్ వేదికగా నిర్వహించిన బీసీ సభలో?. ఓ సామాజికవర్గంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీంతో ఆ వర్గం వారు గాంధీ భవన్ లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేశారు. ఫలితంగా తీన్మార్ మల్లన్న తీరు? కాంగ్రెస్ పార్టీలో రచ్చకు దారి తీసింది. ఆయనపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు తెరపైకి వచ్చాయి. షోకాజ్ నోటీసులు ఇవ్వగా.. మల్లన్న నుంచి వివరణ రాలేదు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేయటంతో? తీన్మార్ మల్లన్న దారెటు అన్న చర్చ జోరుగా జరుగుతోంది. అయితే బీసీ వాదంతో కొత్త పార్టీ ప్రకటిస్తారనే వాదన కూడా వినిపిస్తోంది. మరోవైపు కొత్త పార్టీ కాకుండా?. ఓ ప్రాంతీయ పార్టీలో చేరుతారని? ఆ పార్టీ పగ్గాలు ఆయన చేతికే వస్తాయన్న అభిప్రాయాలు, విశ్లేషణలు కూడా వినిపిస్తున్నాయి. ఇవన్నీ కాకుండా?. గతంలో మాదిరిగా తిరిగి బీజేపీ పార్టీలో చేరుతారా..? అన్న ప్రశ్నలు కూడా తెరపైకి వస్తున్నాయి. ప్రస్తుత పరిణామాల మధ్య తీన్మార్ మల్లన్న? బీసీ వర్గాలకు చెందిన మేధావులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై సమాలోచనలు చేస్తున్నారని సమాచారం. అయితే నిజంగానే కొత్త పార్టీ ప్రకటించి జనాల్లోకి వెళ్తారా..? లేక బీసీ సంఘాలతో కలిసి పోరాటం చేస్తారా..? అనేది తేలాల్సి ఉంది..! మరోవైపు.. ముందు నుంచి బహుజన సమాజం కోసమే తన యుద్ధం అంటూ నినదిస్తున్న మల్లన్న.. బీఎస్పీ పార్టీవైపు కూడా అడుగులు వేసే అవకాశాలు లేకపోలేదంటూ సోషల్ మీడియాలో మరో చర్చ నడుస్తోంది. ఇన్ని విశ్లేషణలు, అంచనాల మధ్య.. తీన్మార్ మల్లన్న ఏం చేయబోతున్నారు.. ఎటువైపు అడుగులు వేయనున్నారన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# 3 లక్షల కోట్లతో బడ్జెట్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: మార్చి 3,** ఈనెల 3వ వారంలో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇప్పటికే ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి.. ప్రతిపాదనలు స్వీకరించారు. ఏ శాఖలో ఎలాంటి పథకాలు ఉన్నాయి.. నిధులు ఎంత అవసరం.. వంటి అంశాలపై ఓ అంచనాకు వచ్చారు. ఈసారి రాబడులపై భారీ ఆశలు ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో ఆదాయ లోటు వస్తే పరిస్థితి ఏంటనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అనుకున్నంత మేర ఆదాయం రాలేదు. దీంతో వచ్చే ఏడాదికి సంబంధించి అంచనాలపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. 2024?25 ఆర్థిక సంవత్సరంలో రూ. 2.91 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈసారి రూ. 3 లక్షల కోట్ల పైనే ఉండొచ్చని తెలుస్తోంది. ఈ వారంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అటు ఏపీ బడ్జెట్‌ను రూ. 3.22 లక్షల కోట్లతో ప్రవేశపెట్టింది కూటమి ప్రభుత్వం. దాదాపు తెలంగాణ బడ్జెట్ కూడా అదే స్థాయిలో ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. దాదాపు రూ. 13 వేల కోట్లు సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీముల నుంచి రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు రూ. 6 వేల కోట్లు కూడా రాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలపై పన్నుల భారం వేయకుండా.. ఆదాయం పెంచుకునే మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. నాన్ టాక్స్ రెవెన్యూ పెంచుకునేందుకు ప్రభుత్వం తాజాగా.. ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను వేగవంతం చేసింది. దీని ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలని భావిస్తోంది. అటు కేంద్రం నుంచి కేవలం పన్నుల వాటా, ప్రాయోజిత పథకాల నిధులు, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు తప్ప వేరే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు కేంద్రం కూడా ఈసారి బడ్జెట్‌ను గతం కంటే రూ. 2.5 లక్షల కోట్లు మాత్రమే పెంచింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బడ్జెట్ ఎలా ఉండబోతోందనే ఆసక్తి నెలకొంది.

## ఏడాది తర్వాత మల్టీ స్పెషాల్టీ సేవలు

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 3,** వరంగల్‌లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా.. ఈ జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో హాస్పిటల్ భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. అయితే ఆసుపత్రిలో వైద్య సేవలు మరో ఏడాది తరువాతే అందుబాటులోకి రాన్నాయి. ప్రస్తుతం ఇంకా పనులు కొనసాగుతుండటం, నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం కారణంగా వైద్య సేవలు అందుబాటులోకి రావటానికి మరింత సమయం పట్టే ఛాన్సుందిగత బీఆర్ఎస్ ప్రభుత్వం 2021 జూన్‌లో 24 అంతస్తులతో ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. మొదట రూపొందించిన ప్రతిపాదనలను సవరిస్తూ మరింత విస్తరిస్తూ రేవంత్ సర్కార్ పనులు చేపట్టింది. హాస్పిటల్ నిర్మాణ వ్యయాన్ని గత ప్రభుత్వం పెంచి చూపిందన్న కారణంతో ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల విచారణ చేపట్టింది. అయితే ఉన్నతాధికారులు ఇప్పటికే రెండు సార్లు వచ్చి హాస్పిటల్ నిర్మాణం పరిశీలించడంతోపాటు, అక్కడే ఉన్నత స్థాయి సమీక్ష కూడా నిర్వహించారు. హాస్పిటల్ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం రూ. 1,116 కోట్లను భవన నిర్మాణం, సర్వీసులు, మెడికల్ ఎక్యూప్‌మెంట్, ఇతర పనులకు నిధులను కేటాయించింది. 24 అంతస్తుల బిల్డింగ్‌కు గాను పన్నెండింటిలో 35 వైద్య విభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం 2208 బెడ్లు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధమయ్యారు. గతేడాదిగా అంతకు ముందున్న వేగం హాస్పిటల్ నిర్మాణంలో కనిపించడం లేదని తేలింది. ప్రస్తుతం 24 అంతస్తుల భవన నిర్మాణం పూర్తవ్వగా, లోపల ఎమెర్జన్సీ సర్వీసులు, 12 అంతస్తుల్లోని బెడ్లకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీ లైన్, కరెంట్, నీటిపైప్‌ల కనెక్షన్, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం స్పెషల్ బంకర్లు, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నారు. ఇవి పూర్తి కావటానికి మరో ఏడాది సమయం పడుతుందని ఆ తర్వాతే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు.

# మీనాక్షి మార్క్ పాలిటిక్స్...



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: మార్చి 3,** అవును.. తెలంగాణ కాంగ్రెస్ లో క్రమశిక్షణ అవసరం. అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉన్న పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు నేతలు గాడి తప్పుతూనే ఉంటారు. పార్టీ లైన్ ను ధిక్కరించడం కేవలం పదవుల కోసమో.. లేక తమ ఇమేజ్ బిల్డప్ చేసుకోవడానికి కొందరు నేతలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంటారు. ఒకరికి ఒక పదవి సరిపోదు. దానికి మించి కావాలి. ఇంట్లో ఒక పదవి వచ్చినా మరొక పదవి కోసం మాటలు పెదవులు దాటుతుంటాయి. ప్రాంతీయ పార్టీల్లో అది సాధ్యం కాదు. పార్టీ అధినేతలు శాసించిన మేరకే జరుగుతుంది. జాతీయపార్టీ అయిన బీజేపీలోనూ ఇలాంటి అవలక్షణాలు మనకు కనపడవు. కేవలం కాంగ్రెస్ లోనే కనపడతాయి. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సీనియర్ నేతలను పదవులకు దూరం పెట్టినా, మొన్నటి ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వకపోయినా కిక్కురు మనలేదు. అంతెందుకు పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఆ పార్టీ అధినేత కేసీఆర్ కనుసన్నల్లోనే నడిచింది. ఆయనను కలవాలన్నా మంత్రులకే సాధ్యం కాదు. ఆయనకు నచ్చి ఇచ్చిన వారికే టిక్కెట్లు.. మెచ్చిన వారికే పదవులు. ఇలా ఉంటది రీజనల్ పార్టీలతోని. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం అందుకు భిన్నమైనది. ఎవరు ఎప్పుడు ఏం మాట్లాడతారో కూడా తెలియదు. బహిరంగ ప్రదేశాల్లో వారి ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాంగ్రెస్ లో ఒక ఫ్యాషన్ గా మారిపోయింది. అధిష్టానం కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారాజ్యమై పోయింది.ఇక రోజులు మారాయి. రాహుల్ గాంధీ కాలం వచ్చేసింది. పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడిన వారిని ఉపేక్షించేది లేదని స్ట్రాంగ్ వార్నింగ్ పార్టీ నేతలకు పంపారు. తీన్మార్ మల్లన్న సస్పెన్షన్ ఇందుకు ఉదాహరణ. కాంగ్రెస్ మద్దతుతో గెలిచిన తీన్మార్ మల్లన్న తర్వాత పార్టీని ఇబ్బందులు పెట్టేలా వ్యవహరించారు. పార్టీని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేశారు. ముఖ్యమంత్రి నుంచి ఎవరినీ వదలకుండా దుమ్ము దులిపేశాడు. కానీ బీసీ నేత అని కాంగ్రెస్ హైకమాండ్ స్పేర్ చేయలేదు. పార్టీ బలోపేతంగా ఉండాలంటే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తూ సస్పెన్షన్ వేటు వేసింది. ఏ సామాజిక వర్గానికి చెందిన నేతకైనా మొత్తం ఆ సమాజికవర్గం వెనక రాదు. అలాగే గంపగుత్తగా ఓట్లు వెళ్లిపోవు. ప్రభుత్వ నిర్ణయాలను అనుసరించే ఏ సామాజికవర్గమైనా ఆలోచించి ఓట్లు వేస్తుంది. అది తెలియకుండా నేతలు వ్యవహరిస్తే చర్యలు ఇలాగే ఉంటాయని హస్తం పార్టీ చెప్పకనే

# రంజాన్ టైమ్ లో హలీం స్పెషల్ ఏంటంటే...

**నిజామాబాద్ప్రజాబలం ప్రతినిధి: మార్చి 3,** హలీం.. రంజాన్ మాసంలో చాలా స్పెషల్. ఇతర సమయాల్లో హలీం లభించినా.. ఈ మాసంలో బాగా డిమాండ్ ఉంటుంది. దీన్ని తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ముస్లిం పెద్దలు చెబుతున్నారు. అలాగే దీని తయారీ విధానం, తినడం వల్ల వచ్చే లాభాల గురించి తెలుసుకుందాం..

హలీం.. దీని పేరు వినగానే నోరూరుతుంది. ఇది రంజాన్ మాసంలో చాలా స్పెషల్. హైదరాబాద్‌లో ఇది ప్రాచుర్యం పొందింది. ఇరాన్, పాకిస్తాన్, టర్కీ వంటి దేశాల్లో దీనికి డిమాండ్ ఎక్కువ. నిజాం పరిపాలన కాలంలో ఇది హైదరాబాద్‌కు చేరిందని చెబుతారు. నిజామీ ఆస్థానంలో ఉన్నతాధికారి అయిన సుల్తాన్ సైఫ్ నవాజ్ జంగ్.. హైదరాబాద్‌లో హలీమ్‌ను ప్రాచుర్యంలోకి తెచ్చారని చరిత్ర చెబుతోంది. మొదట చార్మినార్‌కు సమీపంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో సైనికులకు ఫిల్లింగ్ డిష్‌గా దీన్ని ఉపయోగించారు. ఆ తర్వాత కాలక్రమంలో ఇది రంజాన్ వంటకంగా ప్రజాదరణ పొందింది.మొదటగా గొధుమలు, బార్లీ, కాయధాన్యాలను రాత్రంతా నానబెట్టాలి. తరువాత మాంసాన్ని చిన్న ముక్కలుగా కట్ చేసి సుగంధ ద్రవ్యాలతో ఉడికించాలి. నానబెట్టిన గొధుమలు, బార్లీ, కాయధాన్యాలను మెత్తగా చేసి ఉడికించిన మాంసంలో కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి వేసి బాగా ఉడికించాలి. హలీం చిక్కగా తయారైన తరువాత దానిపై వేయించిన ఉల్లిపాయలు, జీడిపప్పు, కొత్తిమీరతో అలంకరించాలి.రంజాన్ మాసంలో రోజంతా ఉపవాసం ఉన్న తరువాత హలీం తినడం వల్ల శరీరానికి కావలసిన శక్తి లభిస్తుంది. హలీం చాలా పోషకమైన ఆహారం. ఇందులో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. రంజాన్ మాసంలో హలీంను కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తినడం ఒక సంప్రదాయం. హలీం రుచికరమైన, పోషకమైన వంటకం. రంజాన్ మాసంలో తినడానికి అనుకూలంగా ఉంటుంది.హలీంలో కేలరీలు అధికంగా ఉంటాయి కాబట్టి ఇది తక్షణ శక్తిని అందిస్తుంది. రంజాన్ మాసంలో ఉపవాసం తర్వాత హలీం తినడం వల్ల శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. హలీంలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. హలీంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది.

హలీం హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. హలీంలో కాల్షియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. హలీంలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి.

హలీంలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. హలీంలో ఉండే పీచు పదార్థం, పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.హలీంలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి.

ఇవి కండరాల అభివృద్ధికి సహాయపడతాయి. హలీంలో ఉండే పోషకాలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. హలీంను మితంగా తీసుకోవడం వల్ల ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఎక్కువగా తింటే సమస్యలు కూడా రావొచ్చు అని వైద్యులు చెబుతున్నారు.

# తెలంగాణలో క్యాస్ట్ పాలిటిక్స్

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి: మార్చి 3,** తెలంగాణ రాజకీయాలు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి. ముఖ్యంగా కులగణన తర్వాత క్యాస్ట్ పాలిటిక్స్ జోరందుకున్నాయి. ఓవైపు బీసీ నినాదం తెరపైకి రాగా.. మరోవైపు మున్నూరు కాపు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు హాజరవ్వడం గమనార్హం.కాంగ్రెస్ మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఇంట్లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మున్నూరు కాపు నేతలు సమావేశమయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తీర్మానం చేశారు. అటు నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కులగణనపై పలు సందేహాలు ఉన్నాయని.. ప్రతి గ్రామంలో కులగణన వివరాలు ప్రభుత్వం ప్రదర్శించాలని డిమాండ్ చేశారుమున్నూరు కాపుల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపెట్టిందని నేతలు అభిప్రాయపడ్డారు. అందుకు ప్రత్యేకంగా కులం తరుపున సర్వే కమిటీ వేసుకున్నారు. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కో ఆపరేటివ్ సొసైటి లాగా తుతూ మంత్రంగా ఏర్పాటు చేశారని.. పూర్తి స్థాయి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలని నిర్ణయించారు.మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సమావేశంలో తీర్మానించారు. కోకాపేటలో గత ప్రభుత్వం 5 ఎకరాల భూమిని మున్నూరు కాపు భవన నిర్మాణం కోసం ఇచ్చింది. అక్కడ భూమి ఉన్న నేపథ్యంలో దాన్ని సమంతరం చేసి భవన నిర్మాణం చేసుకునేందుకు వీలుగా.. నిధులు పెంచాలని నేతలు కోరారు.మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. తాజా రాజకీయాలపై చర్చించి.. పార్టీలకు అతీతంగా సంఘటితంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు.. మున్నూరు కాపుల ప్రాతినిధ్యం లేకుండా ఏ మంత్రివర్గం లేదని.. కచ్చితంగా మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్నూరు కాపులకు కోకాపేట్‌లో ఇచ్చిన ఆత్మగౌరవ భవన నిర్మాణానికి తగిన ప్రాధ్యానత ఇస్తూనే, 10 వేల కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు నేతలు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కనీసం 20వేల మందికి విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తీర్మానించారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. తమ సత్తా ఏంటో చూపించాలని నేతలందరూ తీర్మానం చేశారు. ఆ సభకు ఛైర్మన్ వీహెచ్, సలహాదారుడిగా కేకే వ్యవహరించనున్నట్లు సమాచారం. దీనికితోడు ఉమ్మడి ఏపీలో తమ కమ్యూనిటీకి మంత్రి పదవి ఉండదేని, ఈ ప్రభుత్వంలోనూ అవకాశం ఇవ్వాలని నేతలంతా ప్రభుత్వాన్ని కోరనున్నారు.విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలన్నది నేతల డిమాండ్. ఆపై ఓ తీర్మానం కూడా చేశారు. నామినేటెడ్ పోస్టుల్లోనూ తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నది మరొక డిమాండ్. ప్రత్యేకంగా కులం తరపున సర్వే కమిటీ వేసినట్టు తెలుస్తోంది. మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలన్నది కొందరు నేతల మాట. తాజా రాజకీయాలపై చర్చించిన వివిధ పార్టీల నేతలు, పార్టీలకు అతీతంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు.దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ మున్నూరు కాపు సంఘ భవనాన్ని.. ప్రభుత్వం కులానికే తిరిగి ఇవ్వాలని నేతలు డిమాండ్ చేశారు.

మున్నూరు కాపు భారీ బహిరంగ సభ నిర్వహణ కోసం మళ్లీ భేటీ కావాలని నేతలు నిర్ణయించారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ పైనా చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ పునరాలోచన చేసి నిర్ణయం తీసుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజకీయ కుట్రలను ఛేదిస్తూ.. సంఘటితంగా కలిసి పనిచేయాలని నేతలు చర్చించుకున్నారు.

మున్నూరు కాపు నేతల సమావేశం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఓరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపారనే చర్చ జరుగుతోంది. తమ సామాజికవర్గానికి చెందిన వారికి మంత్రి పదవి ఇవ్వాలనే ప్రధాన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం, అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.

# బూర్గంపాడు అశ్వాపురం పినపాక కరకగూడెం
# మణుగూరు మండలంలో బెల్ట్ షాపుల పర్వం..

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి సామాజిక సేవకులు కర్నే బాబురావు పోరాటం

**భద్రాద్రి కొత్తగూడెంప్రజాబలం ప్రతినిధి:** పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మద్యం మాఫియా. మండలంలో మూడు షాపులకు అబ్కారీ శాఖ అనుమతివ్వగా ముగ్గురు మద్యం షాపు యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ఊరూరా మినీ వైన్ షాపులను ఓపెన్ చేశారు. ఎనీ టైం ముందు లభించే విధంగా ఏర్పాట్లు చేసేసుకున్నారు. మద్యంషాపులకు ఒక రేటు.. బెల్టాపులకు ఒక రేటు ఫిక్స్ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. బెల్ట్ షాపులు నడపాలంటే ముందుగా వైన్ షాపులతో ఒప్పందం కుదర్చుకున్నాకే వ్యాపారం సాగించాలి లేదంటే అధికారులతో తనిఖీలు చేయిస్తానంటూ ఓ బినామీ వ్యాపారి మద్యం వ్యాపారంలో సిండి "కేటు" మాయాజాలంలో సాకేతపురి మార్క్ చూపిస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. మన వ్యాపారానికి సహకరించుకుంటే మీ మీ బెల్ట్ సంగతి అంతే అంటూ బెల్ట్ షాపుల నిర్వాహకులకు యజమాని హిత బోధ చేస్తున్నట్లు పలువురు గొలుసు కట్టు దుకాణదారులు మీడియా ముఖంగా ఆవేదన వెల్లడించారు. కాగా ఆయన కను సన్నల్లోనే మద్యం సిండికేట్ దందా సాగుతుండగా అడ్డుకోవాల్సిన అధికారులు సైతం జి హుజూర్ అంటూ ఆయనకి వత్తాసు పలుకుతూ తనిఖీలు మరసి ఆ సిండికేట్ సాకేతపురి ఇచ్చే నెలవారి మామూళ్లకే అలవాటు పడి ఆయన కనుసన్నల్లోనే అధికారులు పనిచేస్తున్నట్లుగా స్పష్టం అర్థం అవుతోంది. మండలంలో సాగుతున్న మద్యం సిండికేట్ వ్యాపారంపై పలు పత్రికలు వరుసగా కథనాలు ప్రచురించడమే కాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అధికారులు చర్యలు తీసుకుంటామని చెబుతున్నా ఇప్పటి వరకు షాపుల వైపు కన్నెత్తి చూడటం లేదంటే విధుల్లో వారి వైఖరి ఏంటో స్పష్టంగా అర్థమవుతుంది.

ఒప్పందం ఓపెన్ సీక్రెట్ :

మద్యం వ్యాపారులకు అబ్కారీ అధికారులకు అండర్ స్టాండింగ్ కుదిరిందనే ప్రచారంతో పాటు మండలంలో మద్యం వ్యాపారులకు బెల్ట్ షాపుల నిర్వహాకులకు లెక్క కుదిరిందని సమాచారం. మద్యం వ్యాపారం ఎలా చేసినా అడిగేందుకు అధికారులు అడ్డురారని నేను చూసు కుంటానని మద్యం డాన్ అశ్వాపురం "పెద్దన్న" అభయం ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం . తమకు అడ్డు లేనప్పుడు ఎవరేం చేస్తే ఏంటీ అనే విచ్చల విడితనంతో మండలలో మద్యం సిండికేట్ రెచ్చిపోతోంది.

మద్యం కల్తీ కూడా జరుగుతోందా...?

మండలంలో మద్యం కల్తీ కూడా జరుగుతోందని కొంత మంది మందు బాబులు ఆరో పిస్తున్నారు. ఎక్కువ ధరలు కలిగిన మద్యం సీసాల్లో నీళ్లతోపాటు చీప్ లిక్కర్ మందును నింపుతూ కల్తీ దందా చేస్తున్నారంటూ పేర్కొంటుండటం గమనార్హం. లిక్కర్ కంపెనీల నుంచి నాణ్యతతో వస్తున్న బాటిళ్లు, అధిక ధరలు కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ చెబుతుండటం గమనార్హం. ఈ సీసాల మూతలను ఒడుపుతో తొలగించి అందులో నుంచి కొంత మద్యాన్ని పక్కనబెట్టి ఆ స్థానంలో తక్కువ ధర ఉన్న చీప్ లిక్కర్ ను మిక్స్ చేస్తున్నారంటూ చెబుతున్నారు. వాసన రాకుండా స్పిరిట్ కలుపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

బెల్ట్ షాపులపై ఆబ్కారి శాఖ మౌనామేలా ..?

ఆబ్కారి శాఖ కేవలం గుడుంబా పై మాత్రమే దాడులు నిర్వహిస్తారా? పట్టణాలు, పల్లెల నడి బోడ్డులో ఉండి పచ్చని కాపురంలో చిచ్చు పెట్టిటే బెల్ట్ షాపులు మాత్రం కనబడావా? అని

పలు ప్రజాసంఘాల నాయకులలు ముక్తకండంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు నిద్ర బత్తు వదిలి బెల్ట్ షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సామాజిక కార్యకర్తలు కోరుతున్నారు.అశ్వాపురం మద్యం బెల్ట్ షాపులపై ఎన్నో పత్రికల్లో సైతం వార్తలు వచ్చిన మణుగూరు ఆబ్కారి శాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై సిండికేట్ కి ప్రత్యక్షంగానే ఆబ్కారి శాఖ అధికారులు మద్దతు తెలుపుతున్నారని పలు అనుమానాలు సైతం ప్రజల్లో నెలకొన్నాయి

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు
# తగిన నిధులు మంజూరు చేయండి

**గత ప్రభుత్వ హయాంలో నాడు.... నేడు కింద ఆగిపోయిన పాఠశాలల భవనాలను పునః ప్రారంభించాలని కోరిన ఎమ్మెల్యే.**
**రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ద్వారా**
**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును కోరిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**




పుట్టపర్తి :03పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. అసెంబ్లీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో సోమవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై, ప్రభుత్వం దృష్టికి ఈ సభ ద్వారా తీసుకొచ్చారు. సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ,

విద్యారంగంలో ప్రక్షాళన తీసుకురావాలనే మంచి ఉద్దేశ్యంతో విద్యా శాఖ లో సమూలమైన సమగ్రమైన మార్పు తీసుకొస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారికి ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యంగా సత్యసాయి జిల్లాలోని మా పుట్టపర్తి నియోజకవర్గం లో ప్రైమరీ ,అప్పర్ ప్రైమరీ ,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ,జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీ ,మోడల్ స్కూల్ అన్ని కలిపి సుమారు 319 దాకా ఉన్నాయని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో సుమారు 57 పాఠశాలలకు ప్రహరీ గోడలు లేవని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుపోయారు. వాటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు కేటాయించి సకాలంలో వాటి ప్రహరీ గోడలు నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు.

అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో నాడు... నేడు ద్వారా ప్రభుత్వ స్కూల్స్ భవన నిర్మాణ పనులు జరిగాయని ,అందులో చాలా వరకు సిమెంట్ లేకపోవడం ,తగిన నిధులు లేక పోవడంతో అవి అసంపూర్తిగా ప్రభుత్వ పాఠశాల భవనాలు అలాగే ఆగిపోయాయి .వాటిని ఈ ప్రభుత్వం ద్వారా మళ్ళీ పునః ప్రారంభించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు .అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గం లోని సుమారు 106 పాఠశాలల పై కప్పు శిథిలావస్థకు చేరుకుని వర్షాకాలంలో లీకేజ్ అవుతున్నాయని,ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు .అంతేకాకుండా విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేవని వీటికి అదనపు తరగతి గదులు నిర్మాణానికి తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా మా నియోజకవర్గంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో వంటగదులు లేవని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. విద్యార్థులు మంచినీళ్లు త్రాగేందుకు మరో 38 పాఠశాలలో త్రాగునీటీ శుద్ధి కేంద్రాలు ఎంతో అవసరమని వాటిని తక్షణం ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులకు నీటి దాహర్తి తీరుతుందని మంత్రిని కోరారు. అదే విధంగా పాఠశాలల్లో అత్యంత ప్రధానమైన సమస్య మరుగుదొడ్ల సమస్య అన్నారు. సుమారు 11 పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గారి ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు స్పందించారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే గారు అడిగిన సమస్యలను దశలవారీగా ప్రభుత్వం పనులు చేపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ని ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి సుమారు 3000 కోట్లు పైగా నిధులు అవసరమవుతాయని మంత్రి సభ దృష్టికి తీసుకొచ్చారు అయితే మనబడి మన భవిష్యత్తు కార్యక్రమం ద్వారా అలాగే జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణ పనులకు చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు అదేవిధంగా వన్ స్టార్ టూ స్టార్ గ్రేడింగ్ ప్రకారం పాఠశాలల అభివృద్ధికి ముందుకు వెళ్తామని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు అదేవిధంగా వర్షాకాలంలో పాఠశాల పైకప్పు లీకేజ్ అవుతున్న పాఠశాలల భవనాలను త్వరగా మరమత్తు పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు ,వంట గదులు ,మరుగుదొడ్లు నిర్మాణం జరిగేలా ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం ద్వారా వెల్లడించారు.

# వివాహిత అనుమానాస్పద మృతి



**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:** మలక్పేట జమున టవర్స్ నివాసం ఉంటున్న సింగం శిరీష అనుమానస్పద మృతి చెందింది. భర్త వినయ్ కుమార్ భార్యకు గుండెపోటు అని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. అత్తమామలు, మృతురాలి కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరకముందే మృతదేహన్ని సొంత గ్రామం శ్రీశైలం సమీపంలో దోమల పెంటకు అంబులెన్సులో తరలించాడు.పోలీసులు సీసీ ఫుటేజ్ ద్వారా గుర్తించి మృతదేహన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహం పై గాయాలు ఉండటంతో కొట్టి చంపి.. గుండెపోటుగా చెపుతున్నారని మృతురాలి కుటుంబసభ్యులు.. మలక్పేట పోలీసులకు ఫిర్యాదు చేసారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల గార్లదిన్నె మండలం, మర్తాడు గ్రామస్తులు కూడేరు వద్ద జరిగిన ఆటో-కారు ప్రమాదంలో నలుగురి మృతి చాలా బాధాకరమని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ఈ ఘటన చాలా తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, ఆదుకుంటామని చెప్పారు.తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడం, క్షణాల్లో ప్రాణాలు గాల్లో కలిసిపోతుండడం చాలా ఆందోళన కలుగుతుందన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల్లో అతివేగమే కారణమని తెలుస్తుందన్నారు. ఈ విషయం పట్ల ద్విచక్ర వాహనదారుల నుంచి ఆటోలు, ఐచర్ వ్యాన్లు, పెద్ద వాహనాలు, తదితర వాహనాల డ్రైవర్లు ప్రభుత్వం, పోలీసులు పేర్కొన్న సూచనలను పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

## బ్యాలెట్ పేపర్ మీద అనేక సమస్యలు ఉన్నాయి

గుంటూరు ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియ మొదలయింది. కట్టలు కట్టడం సాయంత్రం వరకు పడుతుంది వ్యాల్యూడ్, ఇన్ వ్యాల్యూడ్ ఓట్లు వేరు చేసి ఉంచుతారు. మంగళవారం సాయంత్రం సమయానికి పూర్తిగా కౌంటింగ్ కేంద్రంలో అన్నిరకాల పనులు పూర్తి జరుగుతాయి. 27వ తారీకున అధికార పక్షం చేసిన అరాచకాలు ఎన్నికల సంఘం తెలిపామని పి డి ఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కే. ఎస్. లక్ష్మణరావు అన్నారు. పల్నాడులో అనేకరకలుగా అరాచకాలు సృష్టించారు. పల్నాడు గుంటూరు జిల్లాలో ఉన్న పట్టభద్రుల పూర్తి సహకారం అందించారు. పి డి ఎఫ్ ఎమ్మెల్సీ గా అనేక రకాల పోరాటాలు చేసి విజయం సాధించి చూపాం. ప్రజా సంఘాలు నా తరపున లక్షన్నర ఓటర్లను కలిసిన సంగతి.పోస్టల్ బ్యాలెట్స్ 371 వచ్చాయని తెలుస్తుంది. వాటిలో చాలా వరకు అనేక సమస్యల ను చూపి ఇన్ వ్యాల్యూడ్ అవ్వడానికి అవకాశం ఉంటుందని అన్నారు.బ్యాలెట్ పేపర్ మీద అనేక సమస్యలు ఉన్నాయి వీటిపై ఎన్నికల కమిషన్ కు పూర్తి సమాచారంతో అందచేసామని అన్నారు.

## పోసాని చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

అమరావతి ఇటీవల అరెస్టయిన పోసాని కృష్ణ మురళీ చుట్టు కేసుల ఉచ్చు బిగుస్తుంది. ఏపీ వ్యాప్తంగా పోసాని కృష్ణమురళిపై నమోదైన కేసుల వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. పోసానిపై 30కి పైగా ఫిర్యాదులు, 14 కేసులు నమోదు అయినట్లు సమాచారం. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, యాదమరి, పుత్తూరు, విజయవాడ, పాలకొండ, పాతపట్నంలో పోసానిపై కేసులు నమోదయ్యాయి. నరసరావుపేట పీఎస్లో నమోదైన కేసులో ఇప్పటికే పీటీ వారెంట్పై విచారణ ప్రారంభమయింది.

## ప్రేమకు అడొస్తుందని ప్రియురాలి తల్లిపై దాడి చేసిన ప్రేమోన్మాది

**కరీంనగర్ప్రజాబలం ప్రతినిధి:** రామడుగు మండలం వన్నారం అనుబంధ గ్రామమైన సుద్దాలపల్లిలో తమ ప్రేమకు అడొస్తుందనే కారణంగా ప్రియురాలి తల్లి చామంతిపై దాడి చేసి గొంతు నులిమి చంపడానికి ప్రేమోన్మాది ప్రయత్నం చేశాడు.

సుద్దాలపల్లి గ్రామానికి చెందిన దూట రాజ్ కమార్, జాడి సుస్మిత గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. కూతురు ప్రేమను తల్లిని చామంతి వ్యతిరేకిస్తు సుష్మితను మందలించింది. పక్షవాతంతో మంచం పట్టిన తండ్రి పరిస్థితి వివరించి కూతురు మనసు మార్చాలని యత్నించారు. మరొక వ్యక్తితో నిశ్చితార్థం జరుగుతుందని తెలుసుకున్న నిందితుడు రాజ్ కుమార్ తమ ప్రేమకు అడ్డు వస్తుందనే నెపంతో ఎలాగైనా చామంతిని చంపాలనే కసితో బహిరంగంగానే తీవ్రంగా కొట్టాడు. గొంతు నులిమి చంపే ప్రయత్నం చేశాడు. స్థానికులు రాజ కుమార్ను అడ్డుకోవడంతో ప్రాణాపాయం నుంచి చామంతి బయటపడ్డారు. చామంతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీడియో ఎవిడెన్స్ తో రాజ్ కుమార్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.

## రామజపంతో మారుమోగిన ఆంజనేయ స్వామి ఆలయాలు

**జగిత్యాలప్రజాబలం ప్రతినిధి:** జిల్లా కోరుట్ల నియోజకవర్గం పరిధిలో ఆంజనేయ స్వామి ఆలయాలు శ్రీరామ నామ జపంతో మారుమోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 41 రోజుల ముందు మండల దీక్షను స్వాములు స్వీకరించారు. జిల్లా సరిహద్దు లో గల గండి హనుమాన్ ఆలయం కు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిజామాబాదు, ఆదిలాబాద్ జిల్లా లకు చెందిన దీక్ష పరులు ఉదయం నుండి దీక్షలు చేపట్టారు. అటు మెట్ పల్లి పట్టణం లోని, కాశీ బాగ్, స్వయంభు హనుమాన్, అభయాస్త హనుమాన్ ఆలయాలు ఆంజనేయ స్వామి దీక్షాపరులతో కిటకిటలాడాయి. ఆలయాల అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి దీక్షా స్వాములకు మాలాధారణ వేశారు. అనంతరం 41 రోజుల పాటు స్వాములు తీసుకోవలసిన నియమ నిబంధనలను వివరించారు. దీక్ష పరులతో ఆలయాలు భక్తి భావంతో పాటు కాషాయవర్ణంగా మారాయి.

## అశ్వాపురం లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన.. దుమ్ముగూడెం ఆనకట్ట, సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ పరిశీలన...

**భద్రాద్రి కొత్తగూడెంప్రజాబలం ప్రతినిధి:** అశ్వాపురం మండలం లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్ వద్ద దుమ్ముగూడెం ఆనకట్ట ను ఆయన సందర్శించారు..అక్కడి నుండి

బి.జీ కొత్తూరు వద్ద సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ వద్దకు చేరుకుని అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు.. ఈ సంధర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ బి.జి కొత్తూరు పుంపు హౌస్ , పూసుగూడెం పంప్ హౌస్ మరియు కమలాపురం పంప్ హౌస్ నుండి ముందుగా గోదావరి జలాలను సాగర్ ఆయకట్టు రేపటి వరకు తరలించే విధముగా మోటర్ల ను వదిలామని ఆ తరవాత వైరా రిజర్వాయర్ కి పంపిస్తామని జూన్, జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని అన్ని చెరువులకు ఈ నీరును తరలించి సాగునీటి కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు పూర్తి చేస్తామని, పనులు పై ఇంజినీరింగ్ అధికారులతో కలసి మాట్లాడమని.. రాబోయే నాలుగేళ్లలో ఈ సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిర్మాణం జరుగుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయటం నా చిరకాల కోరిక అని అన్నారు.. ఈ కార్యక్రమంలో తుమ్మల తో పాటు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు..

# భవిష్యత్ తరాలతోనే భావిభారతం: కేఎల్ఆర్




మహేశ్వరం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం కన్న కలలను నిజం చేయాలంటే నేటి విద్యార్థులు భవిష్యత్ పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులుగా మారాలని మాజీ ఎమ్మెల్యే, లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు.

సిద్దిపేట జిల్లా కుకునూర్ మండలం యల్లాయిగూడలోని విజయలక్ష్మి మెమోరియల్ స్టోన్ బ్రిడ్జి స్కూల్ లో జరిగిన నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. విద్యార్థులకు పలు సూచనలు చేశారు కేఎల్ఆర్.

పేదరికం పోవాలన్నా చదువు ఒక్కటే మార్గమని లక్ష్మారెడ్డి సూచించారు. గొప్ప గొప్ప చదువులు చదివి విదేశాలకు పోకుండా మన దేశానికి సేవ చేసి... అగ్రదేశాల నిపుణులు సైతం భారత్ కు వచ్చి పని చేసేలా చేయాలని భవిష్యత్ తరాలకు లక్ష్మారెడ్డి సూచించారు.

ఈ స్కూల్ లో తల్లిదండ్రులు లేని విద్యార్థులకు ఉచితంగా విద్యనందించటం అభినందనీయమని యాజమాన్యాన్ని కిచ్చెన్న కొనియాడారు.

విజయానికి పేదరికం అడ్డుకాదన్న కేఎల్ఆర్... మంచి ఆలోచనలు, పాజిటివ్ థృక్పథంతో ముందు వెళ్లాలని సూచించారు. ఏదైనా సాధించాలన్న తపన చిన్నతనం నుంచే ఉండాలని.. దానిపై ధ్యాస పెట్టి రోజూ మననం చేసుకోవాలని... పుస్తకాల్లో రాసుకోవాలని విద్యార్థులకు కిచ్చెన్న తెలిపారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సైతం వారిలో ఉన్న నైపుణ్యాలను గుర్తించి ఆదిశగా ప్రోత్సాహించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యం, టీచర్లు పాల్గొన్నారు. కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా లక్షల మంది విద్యార్థులకు లీడ్ ఇండియా నైపుణ్య శిక్షణ ఇవ్వటం సంతోషమని టీచర్లు అన్నారు.

# ఆస్తి కోసం కన్నతల్లిని హతమార్చిన కసాయి కొడుకు





హైదరాబాద్ ఆస్తి కోసం ఒక కసాయి కొడుకు కన్నతల్లినే హతమార్చాడు. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని డివినో విల్లాస్ లో ఘటన జరిగింది. కార్తిక్ రెడ్డి (26) మద్యానికి బానిసై ఆస్తి కోసం కుటుంబ సభ్యులతో తరచూ గొడవపడేవాడు. తల్లి రాధిక (52)పై కత్తితో దాడి చేసి హత్య చేసాడు. నిందితుడు కార్తీక్ రెడ్డి పోలీసుల అదుపులో వున్నట్లు సమాచారం

## 14 మంది మావోయిస్టులు లొంగుబాటు

భద్రాద్రి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట 14 మంది మావోయిస్టు దళ సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు, ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకి, రెండు నెలల్లో 94 మంది మావోయిస్టు సభ్యుల లొంగిపోయారని ఎస్పీ రోహిత్ రాజ్ వెల్లడించారు. అజ్ఞాతాన్ని వీడండి, జనజీవన స్రవంతిలో కలవండి. ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయ సహకారాన్ని అందిస్తామని అయన అన్నారు. ముగ్గురు మహిళలు ,11 మంది పురుష మావోయిస్టులు లొంగిపోయారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం- 40 మంది సేఫ్

అన్నవరం కాకినాడ జిల్ల అన్నవరం ఘాట్ రోడ్డులో పెను ప్రమాదం తృటిలో తప్పింది. ఘాట్ రోడ్డులో వెళుతున్న పెళ్లి బృదం బస్సు బ్రేక్ ఫెయిలై అదుపు తప్పింది. డివైడర్, విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సత్యగిరిపై ఆదివారం రాత్రి వివాహం జరిగిన అనంతరం బస్సులో 40 మంది రాజమండ్రి కి బయల్దేరారు.

## త్వరలోనే మెగా డిఎస్సీ

అమరావతి, మార్చి 3, ఏపీలో త్వరలోనే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ తో భారీ ఎత్తున టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఏపీలో ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే మెగా డిఎస్సీ ప్రకటిస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపి సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ (సంతనూతలపాడు), ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి (రాజంపేట), రేగం మత్స్యలింగం (అరకు), బి.విరూపాక్షి (ఆలూరు) పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ శాసనసభలో సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం అయిదేళ్ల హయాంలో ఒక్క డిఎస్సీ కూడా విడుదల చేయలేదని లోకేష్ అన్నారు. గత 30 ఏళ్లలో టిడిపి ప్రభుత్వాల హయాంలో 13 డిఎస్సీలను నిర్వహించి, 1,80,272 టీచర్ పోస్టులను భర్తీచేశామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ లో సైతం 2014-19 కాలంలో చంద్రబాబు నేతృత్వంలోని టిడిపి ప్రభుత్వంలో సైతం 2014, 18, 19లలో మూడు డిఎస్సీలు నిర్వహించి 16,701 టీచర్ పోస్టులను భర్తీచేసిందని నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తిస్థాయి గణాంకాల విడుదల చేశారు.

## కౌంటింగ్ కేంద్రంలో కుక్కల హల్ చల్

కరీంనగర్ లో ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ కేంద్రం అంబేద్కర్ స్టేడియంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ముగ్గురు అధికారులపై దాడి చేసాయి. దాంతో అధికారులు అప్రమత్తమైయారు. వెంటనే డాగ్ క్యాచర్ ను పిలిపించి కుక్కలను పట్టించారు.

## ట్రాన్స్ పోర్టు పార్సిల్ లో పేలుడు..పలువురికి గాయాలు

కాకినాడ వార్పు రోడ్డు ప్రాంతంలో బాలాజీ ట్రాన్స్ ఫోర్ట్ కంపెనీలో హైదరాబాదు నుంచి వచ్చిన పార్సిల్లో పేలుళ్లు సంభవించాయి. ట్రాన్స్పోర్ట్ కంపెనీలో అన్ లోడింగ్ చేస్తుండగా ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం కాకినాడ జీజీహెచ్కు తరలించారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఎస్డిపిఓ మనీష్ దేవరాజ్ పాటిల్ పరిశీలించి విచారణ చేస్తున్నారు.

## భూ వివాదం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెంలో భూ వివాదం కారణంగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చేలరేగింది. కత్తులతో పరస్పర దాడులు చేసుకున్నారు. ఘటనలో నలుగురికి కత్తి పోట్లు తగిలయి. వారిని ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాలు గత కొంతకాలంగా చిన్న గొల్లగూడెం గ్రామంలో ఒక భూమి విషయంలో గొడవలు పడుతున్నాయని సమాచారం.

## మార్చి 7న తెలుగులో చావా

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి:మార్చి 3,** బాలీవుడ్ టాప్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'ఛావా' ఫిబ్రవరి 14న హిందీలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ మూవీ తెలుగు వెర్షన్ను గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ బ్యానర్పై మార్చి 7న రిలీజ్ చేయనుండగా.. తాజాగా మూవీ టీం ట్రైలర్ను రిలీజ్ చేసింది. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన 'ఛావా' తెలుగులోనూ అదే హైప్ క్రియేట్ చేస్తోంది. మూవీలో శంభాజీ భార్య యేసుబాయిగా రష్మిక అద్భుతంగా నటించారు. 'మరాఠాల సింహం లేనప్పటికీ తన వేటను ఈ ఛావాను కొనసాగిస్తాడు', 'గర్జనకు లొంగకపోతే పంజా వేటు తప్పదు' అంటూ చెప్పే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ఫిబ్రవరి 14న హిందీలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా రికార్డులు కొల్లగొట్టింది. శంభాజీ మహారాజ్గా విక్కీ కౌశల్ నటన, యాక్షన్ వేరే లెవల్. ఆయన భార్య యేసుబాయి రోల్లో రష్మిక నటనకు ఆడియన్స్ ఫిదా అయ్యారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం, సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరాలు, బీజీఎంకు ప్రేక్షకులు జేజేలు పలికారు. దినేష్ విజయన్ నిర్మాతగా వ్యవహరించగా.. మూవీలో అక్షయ్ ఖన్నా, దయానా పెంటీ, అశుతోష్ రాణా, దివ్య దత్తా, వినీత్ కుమార్ సింగ్, సంతోష్ జువేకర్, కిరణ్ కర్మాకర్, అలోక్ నాథ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సినిమా విడుదలై చాలా రోజులైనా ఇప్పటికీ ఆ హిస్టారికల్ మేనియా నడుస్తుందంటేనే ఆడియన్స్ ఈ మూవీలో నటనకు ఎంత అడిక్ట్ అయ్యారో అర్థం చేసుకోవచ్చు. థియేటర్లలో క్లైమాక్స్ సన్నివేశాల్లో ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుని నినాదాలు చేసిన వీడియోలు వైరల్గా మారాయి. ఇప్పటివరకూ ఈ సినిమా దాదాపు రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించినట్లు తెలుస్తోంది.దీంతో ఈ మూవీని తెలుగులోనూ రిలీజ్ చేయాలనే డిమాండ్లు పెరిగాయి. దీంతో మేకర్స్ తెలుగు వెర్షన్ను విడుదల చేసేందుకు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్కు చెందిన గీతా ఆర్ట్స్ సంస్థ ముందుకొచ్చింది. డబ్బింగ్ కార్యక్రమాలన్నీ పూర్తి చేసుకుని ఈ నెల 7న థియేటర్లలోకి ఈ మూవీ తెలుగు వెర్షన్ రానుంది. సినిమాలో హీరో పాత్రకు టాప్ హీరో జూనియర్ ఎన్టీఆర్ డబ్బింగ్ చెప్తారనే రూమర్స్ వినిపించినా అది నిజం కాదని ఆ తర్వాత క్లారిటీ వచ్చింది. ఈ సినిమా తెలుగు వెర్షన్ సైతం అంతే హిట్ అవుతుందని భావిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**నల్లగొండప్రజాబలం ప్రతినిధి:**నకిరేకల్ శివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై తాటికల్లు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. తుమ్మల పెన్పహాడ్ గ్రామానికి చెందిన ప్రభు (26) మరో మహిళ మృతి చెందారు. సూర్యాపేట నుండి హైదరాబాదుకు బైక్ పై వెళ్తున్న వారిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. మృతదేహాలను నకిరేకల్ ప్రభుత్వ హాస్పటల్ మార్చురీకి తరలించిని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన మిస్టరీగా మారింది. మృతుడు ప్రభు కొంతకాలంగా భార్యతో గొడవలు పడుతున్నారు. ఈ క్రమంలో మరో మహిళతో రోడ్డు ప్రమాదంలో మరణించడం వెనుక మృతుడి తల్లి మంగమ్మ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. రాత్రి 9 గంటల ప్రాంతంలో సూర్యాపేటలో దావత్ ఉందని బైక్పై వెళ్ళాడు. కిరేకల్ వైపు ఎందుకు వచ్చాడో కొడుకుతో పాటు మరణించిన మహిళ ఎవరో తెలియదని మంగమ్మ అంటోంది.

# ఏయూలో కొనసాగుతున్న కౌంటింగ్



విశాఖపట్నం విశాఖ ఆంధ్రా యూని వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ బ్లాక్ లో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఉదయం 5.00 గంటలకు మలివిడత ర్యాండమైజేషన్ ప్రక్రి యను నిర్వహించి ఆయా టేబుళ్లకు సిబ్బందిని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ కేటాయించారు. నిర్ణీత సమయానికి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో తెరు చుకున్న స్ట్రాంగ్ రూమ్ నుంచి భద్రత నడుమ సీళ్లు వేసిన బ్యాలె ట్ బాక్సులు కౌంటింగ్ కేంద్రానికి తరలించారు.లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు 20 టేబుళ్లను ఏర్పాటు చేసి 40 మంది లెక్కింపు సిబ్బందిని కేటాయించా రు.కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల భద్రత, సాధా రణ ఎన్నికల వలే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నటుడు పోసాని కృష్ణమురళికి బిగ్ షాక్,



కడప, మార్చి 3,టాలీవుడ్ నటుడు, వైసీపీ సానుభూతిపరుడు పోసాని కృష్ణమురళి కేసులో ట్విస్ట్ చోటుచేసుకుంది. నరసరావుపేట పోలీస్ స్టేషన్లో పోసాని కృష్ణమురళి పై కేసు నమోదైంది. దాంతో నరసరావుపేట టూ టౌన్ పోలీసులు అన్నమయ్య జిల్లా రాజంపేట సబ్ జైలుకు చేరుకున్నారు. తాజా కేసులో భాగంగా పీటీ వారెంట్ పై పోసానిని నరసరావుపేటకు తరలించే యత్నాలు మొదలయ్యాయి. నరసరావుపేట సిఐ హైమారావు, సిబ్బంది రాజంపేట సబ్ జైలుకు చేరుకుని అధికారులతో మాట్లాడుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ప్రస్తుతం పోసాని రాజంపేటలో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఆయనపై నరసరావు పేట పోలీసులు 153-ఎ, 504, 67 ఐటీ కింద తాజాగా కేసు నమోదు చేశారు. వైద్య పరీక్షల అనంతరం నరసరావుపేటకు పోసానిని తరలించి, అక్కడ న్యాయస్థానం ముందు హాజరు పరిచే అవకాశం ఉంది. నటుడు పోసానిపై ఏపీ వ్యాప్తంగా 17 కేసులు నమోదు కాగా ఆ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి పోలీసులు ఆయనపై పీటీ వారెంట్లు రెడీ చేస్తున్నారు. ఇప్పటివరకూ మూడు జిల్లాలకు చెందిన పోలీసులు రాజంపేట సబ్ జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. అనంతపురం రూరల్, గుంటూరు జిల్లా నరసరావుపేట, అల్లూరి జిల్లా పోలీసులు పోసానికి సంబంధించి పీటీ వారెంట్లు రాజంపేట జైలుకు సమర్పించారు. పోసానిని తమ అదుపులోకి తీసుకునేందుకు నరసరావు పేట పోలీసులు కోర్టు అనుమతి తీసుకున్నామని చెబుతున్నారు. కనుక పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు విషయం తెలిపారు.

నరసరావు పేట పోలీసులకు పోసాని అప్పగింత

ఒకేసారి మూడు జిల్లాల పోలీసుల నుంచి పీటీ వారెంట్లు రావడంతో పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు పోసానిని నరసరావు పేటకు తరలించేందుకు ఆ పోలీసులు వాహనాలు రెడీ చేసుకున్నారు. ఈ క్రమంలో నిబంధనలు పరిశీలించిన రాజంపేట జైలు అధికారులు పోసానిని నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. అటు నుంచి పోసానిని నరసరావుకు తరలించనున్నారు. రెండు రోజుల కిందట చేసినట్లు నేడు సైతం ఛాతీలో నొప్పిగా అనిపిస్తుందని పోసాని పోలీసులకు చెప్పారు. దాంతో వారు డాక్టర్లను రప్పించి రాజంపేట సబ్ జైలులో పోసానికి వైద్య పరీక్షలు చేస్తున్నారు. మెడికల్ టెస్టుల అనంతరం పోసానిని గుంటూరు జిల్లా నరసరావుపేటకు తరలించనున్నారు.

# వ్యవసాయ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు రూ.12,400 కోట్ల వ్యయం

**పగటి పూటే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా**

**కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే రైతులకు 22,709 కనెక్షన్ల ఏర్పాటు**

**ఇప్పటి వరకు 69,975 వ్యవసాయ కనెక్షన్ల మంజూరు**

**ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లు, కేంద్ర సహకారంతో త్వరలో 2 లక్షలు**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

అమరావతి: రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖకు సంబంధించి గౌరవ సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు ఏడాదికి రూ.12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి... మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ.2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు. డిస్కంల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి విమర్శించారు. స్థంబాలు, ట్రాన్స్ మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా స్థిరీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.

పగటి పూటే రైతులకు 9 గంటల నిరంతర ఉచిత

**విద్యుత్ సరఫరా...**

పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో... రైతులకు పగటి పూట పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు.

# 10 ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్

**హైదరాబాద్, ప్రజాబలం ప్రతినిధి:**విజయవాడ, మార్చి 3 ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీల రిటైర్మెంట్‌కు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీ, తెలంగాణలో ఈ నెలాఖరులో ఖాళీ అవుతున్న 10 ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీలో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానుండగా, తెలంగాణలో 5 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయి. ఈ 10 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి.ఏపీలో ఐదుగురు ఎమ్మెల్సీలు యనమల రామకృష్ణుడు, జంగా కృష్ణమూర్తి, బీటీ నాయుడు, అశోక్ బాబు, దువ్వారపు రామారావుల పదవీకాలం ఈ నెలాఖరులోపే పూర్తి కానుంది. వీటిలో ఒకటి జనసేన నుంచి నాగబాబుకు, ఒకటి బీజేపీకి కేటాయిస్తే కనుక టీడీపీ నుంచి ముగ్గురికి ఎమ్మెల్సీగా ఛాన్స్ దక్కనుంది. బీజేపీకి ఒక సీటు ఇవ్వకపోతే మిగతా నాలుగు ఎమ్మెల్సీ సీట్లు టీడీపీ నేతల్ని వరించనున్నాయి. అదే విధంగా తెలంగాణలో 5 ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశం, మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, మిర్జా హసన్ ల పదవీకాలం త్వరలో ముగియనుంది. ఎలక్షన్ కమిషన్ మార్చి 3న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ నిర్వహించి, అదే రోజున ఫలితాలు వెల్లడి కానున్నాయి.. మార్చి 29న తెలంగాణలో 5 మంది ఎమ్మెల్సీలు, ఏపీలో 5 మంది ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. దాంతో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈసీ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పదవీకాలం ముగియనున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసి, ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తోంది.

ఎమ్మెల్సీ ఎన్నికలు ఈసీ షెడ్యూల్ విడుదల, తేదీల వివరాలు

ఎన్నికల నోటిఫికేషన్ విడుదల – మార్చి 3, 2025

– నామినేషన్లకు చివరి తేదీ – మార్చి 10, 2025 సోమవారం

– నామినేషన్ల పరిశీలన – మార్చి 11, 2025

– నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు – మార్చి 13, 2025

– ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ – మార్చి 20, 2025 ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు

– ఓట్ల లెక్కింపు – మార్చి 20న సాయంత్రం 5 గంటలకు

# ఐదు ఆస్కార్స్‌తో సత్తా చాటిన షాన్ ‘అనోరా

ముంబై, మార్చి 3, (న్యూస్ పల్స్) ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు అందరూ ఎదురు చూసే వేడుకల్లో ఆస్కార్స్ ఒకటి. ప్రతి ఏడాది అమెరికాలోని లాస్ ఏంజిల్స్ నగరంలో అంగరంగ వైభంగా ఈ వేడుక జరుగుతుంది.

ఈ ఏడాది (2025) కూడా అంతే! అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (ఆస్కార్స్) విజేతల వివరాల్ని వెల్లడించింది. మరి, ఎవరెవరు ఆస్కార్ అందుకున్నారో చూడండి.బెస్ట్ యాక్టర్, సినిమాటోగ్రఫీ, ఒరిజినల్ స్కోర్‌లో ‘ది బ్రూటలిస్ట్’ సినిమా అవార్డులు అందుకుంది. అయితే... ‘అనోరా’ ఉత్తమ సినిమాగా నిలిచింది. ఆ సినిమాకు గాను ఎడిటింగ్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం విభాగాల్లో షాన్ బేకర్ అవార్డులు అందుకున్నారు. సినిమాతో పాటు ఆయనకు నాలుగు వచ్చాయి. అందులోని హీరోయిన్ మైకీ మెయిడ్ సన్ బెస్ట్ లీడింగ్ లేడీగా నిలిచింది. మొత్తం మీద ఈ సినిమా ఆస్కార్స్ తన ఖాతాలో వేసుకుంది. సహాయ నటి, సాంగ్... ‘ఎమిలీయా పెరీజ్’కు రెండు అవార్డులు వచ్చాయి. సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్... రెండు విభాగాల్లో ‘డ్యూన్ పార్ట్ 2’ అవార్డులు అందుకుంది.

వీళ్ళే ఆస్కార్స్ 2025 విజేతలు!

ఉత్తమ చిత్రం: అనోరా (దర్శకుడు – షాన్ బేకర్, నిర్మాతలు – అలెక్స్ కోకో, సమంత క్వన్, షాన్ బేకర్)

ఉత్తమ నటుడు: అడ్రియన్ బ్రాడీ – (ది బ్రూటలిస్ట్)

ఉత్తమ నటి: మైకీ మెయిడ్ సన్ (అనోరా సినిమా)

ఉత్తమ దర్శకుడు: షాన్ బేకర్ (అనోరా సినిమా)

ఉత్తమ సహాయ నటుడు: ఐతివతీజీని అబీశ్రీనితిని (ఏ రియల్ పెయిన్ సినిమా)

ఉత్తమ సహాయ నటి: జోయ్ సల్దానా (ఎమిలీయా పెరీజ్ సినిమా)

ఉత్తమ ఛాయాగ్రహణం: లోల్ క్రాఫ్లీ (ది బ్రూటలిస్ట్ సినిమా)

బెస్ట్ సౌండ్: ‘డ్యూన్ పార్ట్ 2’కు గాను రిచర్డ్ కింగ్, డగ్ హెమ్‌ఫిల్, రాన్ బార్ట్‌లెట్, గరేత్ జాన్

బెస్ట్ ఒరిజినల్ స్కోర్: ‘ది బ్రూటలిస్ట్’ సినిమాకు గాను డేనియల్ బ్లమ్ బర్గ్

ఉత్తమ పాట (ఒరిజినల్ సాంగ్): ‘ఎమిలీయా పెరీజ్’ సినిమాలోని ‘ఎల్ మాల్’

బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్: అయామ్ స్టిల్ హియర్ (బ్రెజిల్ సినిమా – వాల్టర్ సాలస్ దర్శకత్వం వహించారు)

బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్: ‘ఫ్లో’ (ఈశ్రీనీలి)

బెస్ట్ యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్: ఇన్ ద షాడో ఆఫ్ ది సైప్రెస్ (ఎని ఎష్ట్రవ రాష్ట్రజీటనీలి రాట ఎష్ట్రవ అఎజూతీవబబ)

బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్: నో అదర్ ల్యాండ్

బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్: అయామ్ నాట్ రోబోట్

బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్: ద ఓన్లీ గాళ్ ఇన్ ద ఆర్కెస్ట్రా

బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్: ‘డ్యూన్ పార్ట్ 2’కు గాను పాల్ లాంబెర్ట్, స్టీఫెన్ జేమ్స్, గ్రెడ్, రైస్

బెస్ట్ ఫిల్మ్ ఎడిటింగ్: షాన్ బేకర్ (అనోరా)

బెస్ట్ కాస్ట్యూమ్ డిజైనర్: ‘వికెడ్’ సినిమాకు గాను పాల్ తాజ్‌వెల్

బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్: ‘వికెడ్’కు గాను నాథన్ క్రాఫ్లీ, లీ సాండలీస్

బెస్ట్ హెయిర్ స్టయిల్ అండ్ మేకప్: ‘ది సబ్‌స్టెన్స్’ సినిమాకు గాను

బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే: పీటర్ స్ట్రాన్ (కాంక్లేవ్ సినిమా)

బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే: షాన్ బేకర్ (అనోరా సినిమా)

# ఫస్ట్ నైట్ అన్నాడని చంపేసిన నవ వధువు

చెన్నై, మార్చి 3, (న్యూస్ పల్స్) పెళ్లయి నెల రోజులు అయ్యిందో లేదో.. భర్తతో కాపురం ఇష్టం లేదు అంటూ అతన్ని చంపాలని చూసిందో భార్య. భర్తపై విషప్రయోగం చేసింది. జ్యూస్‌లో పాయిజన్ కలిపి ఇచ్చేసింది. ఇది తాగిన అతను అపస్మారక స్థితికి చేరుకున్నాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. తమిళనాడులోని కడలూరులో జరిగింది ఈ దారుణం. భర్తతో కాపురం ఇష్టం లేదని ఆ మహిళ చెప్తోంది. ఇదే విషయంపై గతంలో భర్త నిలదీయడంతో వేరే వ్యక్తిని ప్రేమించానని చెప్పింది. ఐతే..పెద్దమనుషుల పంచాయితీలో రాజీ కుదిరింది.. కానీ పంచాయితీ తర్వాత కూడా ఆమె ప్రేమాయణం కొనసాగించింది. తాజాగా జ్యూస్‌లో విషం కలిపి భర్తకు ఇచ్చింది ఆ భార్య.కడలూరు జిల్లాకు చెందిన సుందరమూర్తికి కలైయరసన్ అనే కుమారుడు ఉన్నాడు. జనవరి 26న పెద్దలు అతనికి ఆర్తి (పేరు మార్చాం) అనే యువతితో వివాహం చేశారు. అయితే ఆర్తికి ఈ పెళ్లి అస్సలు ఇష్టం లేదు. తల్లిదండ్రులు పట్టుబట్టడం వల్లే ఆమె తప్పనిసరి పరిస్థితుల్లో ఒప్పుకుంది. ఆమె పెళ్లికి ముందే ఒకరిని ప్రేమించినట్లు సమాచారం. అయితే ఫస్ట్ నైట్ రోజు ఆర్తి తన ప్రియుడితో వీడియో కాల్ చేయడంతో కలైయరసన్ షాక్ అయ్యాడు. కుమార్తెను మందలించమని చెప్పి అమ్మగారింటికి పంపాడు. పుట్టింటివారు మళ్లీ సర్దిచెప్పి అత్తారింటికి పంపారు. అయితే తన ప్రేమికుడితో ఎడబాటును తట్టుకోలేకపోయిన ఆర్తి.. ఫిబ్రవరి 20వ తేదీన సాఫ్ట్ డ్రింక్‌లో విషం కలిపి.. భర్త కలైయరసన్‌కు ఇచ్చింది. దీంతో అతను ఇప్పుడు చావుబ్రతుకుల్లో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కడలూరులోని పుదుచత్తారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఆర్తిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలైయరసన్ తల్లిదండ్రులు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశారు.

# గిర్ అభయారణ్యంలో పర్యటించిన ప్రధాని మోదీ

గాంధీనగర్, మార్చి 3, (న్యూస్ పల్స్) ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌లోని గిర్ అభయారణ్యంలో పర్యటించారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సం సందర్భంగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటన అనంతరం ప్రధాని జునాగఢలోని ససాన్‌లో జరిగే జాతీయ వన్యప్రాణి బోర్డు సమావేశంలో పాల్గొంటారు.గిర్ అభయారణ్యంలో పర్యటిస్తున్న క్రమంలో ప్రధాని మోదీ స్వయంగా కెమెరాతో అక్కడున్న సింహాలను ఫొటోలు తీయడం విశేషం. ప్రధాని మోదీకి వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫీ అంటే ఇష్టం అనే విషయం తెలిసిందే. గతంలో పలు సందర్భాల్లో కూడా మోదీ కెమెరాతో వన్యప్రాణుల ఫొటోలు క్లిక్‌మనిపించారు.ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జునాగఢ్ జిల్లాలోని న్యూ పిపాలియా వద్ద 20.24 హెక్టార్లలో నేషనల్ రెఫరల్ సెంటర్ ఫర్ వైల్డ్ లైఫ్ హెల్త్ ను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాలోని 53 తాలుకాల్లో సుమారు 30 చదరపు కిలో మీటర్లలో సింహాల ఆవాసాలు ఉన్నాయి. దీన్ని ఆసియా సింహాల నేలగా కూడా పిలుస్తారుప్రధాని నరేంద్ర మోదీ గిర్ అభయారణ్య పర్యటన సందర్భంగా రాజ్యసభ ఎంపీ పరిమల్ నత్వానీ ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. భారతదేశ సింహం, గుజరాత్‌గర్వించదగ్గ కుమారుడు, ప్రధాని మోదీ ఆసియా సింహాల భూమిని సందర్శిస్తున్నారని రాసుకొచ్చారు.వరల్డ్ వైల్డ్ లైఫ్ డే సందర్భంగా ప్రధాని మోదీ గిర్ సందర్శన వన్యప్రాణుల సంరక్షణను మరింత పెంపొందించే అవకాశం ఉంది. వన్యప్రాణుల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వన్యప్రాణుల ప్రేమికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కులసంఘాల మీటింగ్ పై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్

**హైదరాబాద్, మార్చి 3ప్రజాబలం ప్రతినిధి:** కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ ఇంట్లో మున్నూరు కాపు నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తి వ్యక్తం చేశారు. వీహెచ్ ఇంట్లో భేటీకి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కీలక నేతలు హాజరయ్యారు. కులగణన చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతగా సభ పెడదామని విప్ ఆది శ్రీనివాస్ ప్రతిపాదించారు. కుల గణన సరిగ్గా చేయలేదు.. మన సంఖ్యను తగ్గించారు అనే అభిప్రాయాన్ని కొందరు నేతలు వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్‌లో కాపులకు దక్కిన ప్రాధాన్యత కాంగ్రెస్‌లో కరువైందని అన్నారు. మున్నూరు కాపులు మంత్రి వర్గంలో లేక పోవడం ఇదే మొదటి సారి. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ మున్నూరుకాపు నేతలకు కీలక పదవులు ఇచ్చింది. అంతే విధేయతతో పనిచేశామని నేతలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ కూడా మున్నూరు కాపులు అవసరాన్ని గుర్తించారని, రెండు సార్లు మంత్రి వర్గంలో తీసుకున్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలుగా నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించారని పేర్కొన్నారు. బీజేపీ కూడా మున్నూరు కాపు నేతలకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.బీజేపీ, బీఆర్ఎస్ నుండి దక్కినన్ని ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు.. కాంగ్రెస్ నుండి రాలేదు. నామినేటెడ్ పోస్టుల్లో అన్యాయం జరుగుతోందని నేతలు అసహనం వ్యక్తం చేశారు. మున్నూరు కాపులను అసలు పరిగణనలోకి తీసుకోవడం లేదనే అభిప్రాయం నేతలు వ్యక్తం చేశారు. డి.శ్రీనివాస్, కేకే, వీహెచ్, పొన్నాలకు దక్కిన స్థాయి నేడు కాంగ్రెస్‌లో లేదని అసంతృప్తిగా ఉన్నారు. ఓ సామాజిక వర్గం మన మీద కుట్రలే కాదు.. దాడి చేసినంత పని చేస్తోందన్నారు. మన ప్రాధాన్యత తగ్గిస్తే.. మనం కూడా తగ్గించడం అనివార్యమన్నారు నేతలు. మరోవైపు.. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ అంశం పై కూడా చర్చ జరిగింది. ఎమ్మెల్సీ మల్లన్న ఎత్తుకున్న నినాదం కరక్టే కానీ పార్టీ లైన్‌కు కట్టుబడి ఉండాలి, ఒక బీసీ నేతపైనే కాదు, పార్టీ లైన్ దాటిన ఇతర నేతలపై కూడా ఇదే రకమైన చర్యలు ఉండాలని నేతలు అభిప్రాయపడ్డారు. కృతజ్ఞత సభకు బదులు.. మున్నూరు కాపుల భారీ బహిరంగ సభ నిర్వహించాలని నేతలు నిర్ణయం తీసుకున్నారు.అయితే ఈ మీటింగ్ పై కాంగ్రెస్ హైకమండ్ సీరియస్ అయింది. కుల సంఘాల మీటింగ్ పెట్టుకొని సీఎం చెప్పిన కులగననకు సంబంధించిన దాని పైన అభినందించకుండా ఇతర కార్యక్రమాలు చేపట్టి, పార్టీని తిట్టించే ప్రయత్నం చేశారని తీవ్రంగా స్పందించారు కొత్త ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్. ఈ విషయంపై స్పందిస్తూ వీహెచ్ మీడియాతో మాట్లాడారు. పార్టీకి వ్యతిరేకంగా ఎలాంటి మీటింగ్ జరగలేదని కులగణనను అంతా అభినందించారని, మున్నూరు కాపు సభను కూడా త్వరలో ఏర్పాటు చేసి ధన్యవాదాల తీర్మానం ఏర్పాటు చేయాలని భావించామని వివరణ ఇచ్చారు. మరి వీహెచ్ మాటలపై కాంగ్రెస్ హైకమండ్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే హరీష్ రావు





**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** నేను, కొత్త ప్రభాకర్ రెడ్డి బిడ్డ పెండ్లి ఫంక్షన్ కి అబుదాబికి వెళ్ళాను కానీ కొందరిలా క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్ళలేదు.

నేను అబుదాబికి వెళ్ళింది ఫిబ్రవరి 21వ తేదీన అయితే ప్రమాదం జరిగింది ఫిబ్రవరి 22వ:ప్రమాదం జరిగాక రేవంత్ రెడ్డి హెలికాప్టర్ తీసుకొని ప్రమాద స్థలానికి వెళ్లకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్ళాడని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ప్రమాద స్థలానికి వెళ్ళడానికి హెలికాప్టర్ లేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మొదట పోకుండా హైదరాబాద్ లో ఉన్నాడు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా నేను నిర్మాణాత్మకంగా బాధ్యతా యుతంగా వ్యవహరించి, ప్రమాద సహాయక చర్యలకు కావలసిన సమయమిచ్చిన తర్వాత ప్రమాద స్థలం దగ్గరికి పోయాను. రేవంత్ రెడ్డి తాను రాకపోగా వెళ్లిన నన్ను అడుగడుగున అడ్డుకొని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రమాద ఘటన స్థలం నుండే నీచ రాజకీయాలకు పాల్పడుతున్నాడు.

ప్రమాదం జరిగి తొమ్మిది రోజులు గడిచిన కార్మికులను కాపాడక పోగా, కనీసం వారి మృతదేహాలను బయటకు తీయలేని చేతగాని ప్రభుత్వం,మానవత్వం మరిచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి పోవడాన్ని ఎట్లా సమర్థించు కుంటాడు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

## రేవంత్ పాలనా తీరును నిరసిస్తూ.. వికలాంగుల నిరసన

**నల్గొండప్రజాబలం ప్రతినిధి:** పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా మునుగోడులో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో ముక్కు నేలకు రాసి వికలాంగుల వినూత్న నిరసన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేంతవరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు ఆదివారం మునుగోడు లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ సంఘం నేతలతో కలిసి ముక్కు నేలకు రాసి వినూత్న నిరసన తెలిపిన భారత వికలాంగుల హక్కులపరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో సకలాంగుల పాలకుల చేత వంచించబడి అభివృద్ధికి నోచుకోని అట్టడుగున ఉన్న ఏకైక సామాజిక వర్గం వికలాంగుల సామాజిక వర్గమని సకలంగుల రాజకీయ నాయకులు వికలాంగులను కేవలం ఎన్నికల్లో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటూ అడుగడుగున వికలాంగుల సంక్షేమాన్ని విస్మరిస్తూ వికలాంగుల సమస్యలపై చట్టసభల్లో మాట్లాడకపోవడంతో సకలాంగుల పాలకుల పాలనలో తమకు సంక్షేమం జరగదని గుర్తించే పంచాయతి నుంచి పార్లమెంట్ వరకు వికలాంగుల జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలపై రాజీలేని పోరాటాలను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నామని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని ౦ఎఅఅ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి నేటికీ హామీనీ నెరవేర్చేందుకు ముందుకు రాకుండా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించకుండానే ఎన్నికలకు వెళ్లేందుకు కుట్రలు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు ముక్కు నేలకు రాసి మునుగోడులో తమ సంఘం నిరసన తెలిపిందని ఈ నిరసనను చూసి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రావాలని లేకుంటే పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున తమ పోరాటాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు సంఘం మునుకోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి మునుగోడు మండలం ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంగం చండూరు మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న రేణుక అలివేలు మంగమ్మ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

## మతిలేని సీఎం చేస్తున్న ఘోర తప్పిదాలతో సంక్షోభం: కేటీఆర్



హైదరాబాద్‌తెలంగాణ జీఎస్టీ వసూళ్లలో రాష్ట్ర వృద్ధి ఒక్క శాతానికి పడిపోవడం సిగ్గుచేటు అని కేటీఆర్ ట్వీట్ చేశారు. కరోనా కన్నా డేంజరస్ వైరస్ కాంగ్రెస్. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధిని గొయ్యి తీసి పాతరేశారు. దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణ ని అట్టడుగుకి పడేశారు. మతిలేని సీఎం చేస్తున్న ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం. ప్రభుత్వ పెద్దల కమిషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్ప కూలుతున్నాయి అని విమర్శించారు.

## తప్పులుంటే ఆధారాలతో రండి: చర్చకు సిద్ధం పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** తప్పులుంటే ఆధారాలతో రండి చర్చకు సిద్ధం పిసిసి అధ్యక్షుడు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో తప్పులుంటే ఆధారాలతో రావాలని. దానిపై చర్చకు సిద్ధమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే మెట్రో రైలు పనులు ప్రారంభమయ్యాయని, మెట్రో విస్తరణ కూడా కాంగ్రెస్ హయాంలోనే జరుగుతుందని చెప్పారు. ఏ కులానికి వ్యతిరేకంగా పనిచేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కు లేదన్నారు. బీసీలకు న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే మిగిలిన పార్టీలకు ఆ సత్తాలేదని చెప్పారు.



## యువత క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయం శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం పీఠాధిపతి మూర్తి స్వామి.




తిరుపతిరేణిగుంట విమానాశ్రయం మార్గం వద్ద గల క్రీడా మైదానంలో రమేష్ లెవెన్స్ ఆధ్వర్యంలో వై 11'బ ప్రీమియర్ లీగ్ టి10 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ రాజరాజేశ్వరి జ్ఞాన పీఠం పీఠాధిపతి మూర్తి స్వామి పాల్గొన్నారు. ముందుగా క్రీడా మైదానం వద్ద చేరుకున్న పీఠాధిపతికి టోర్నమెంట్ నిర్వాహకులు రమేష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. మూర్తి స్వామి క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా టోర్నమెంట్ను వీక్షించిన తర్వాత విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్లో ఫైనల్స్ లో తలపడ్డ రచ్చ రంబోలా వైజాగ్ లెవెన్స్, చోట లెవెన్స్ లో విజేతగా నిలిచిన చోటా లెవన్స్ సభ్యులకు కప్పుతో పాటుగా లక్ష రూపాయల బహుమతినీ శ్రీ రాజరాజేశ్వరి జ్ఞానపీఠం ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వదించి అందజేశారు. ఈ సందర్భంగా మూర్తి స్వామి మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకుడు దామినేడు పదవ వార్డు మెంబర్ రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ హాస్పిటల్స్ అధినేత కోదూరు బాలసుబ్రమణ్యం, డాలర్స్ గ్రూప్ ఇన్చార్జి సోము,జట్టు కెప్టెన్ జశ్వంత్ వైస్ కెప్టెన్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చబడ్డ పాలమూరుకు చిరునామా కేసీఆర్ దీని పండిన పంటలు, పండించిన రైతులే సాక్ష్యం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రూ.వెయ్యి లేదా రూ.1200 కోట్ల నిధులు ఇచ్చి నాలుగైదు నెలలు పనిచేస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి రైతాంగానికి సాగునీరు అందుతుంది. పాలమూరు రంగారెడ్డి పనులు ఆపి ప్రభుత్వం చోద్యం చూస్తున్నది .. పాలమూరును పూర్తి చేసి నిబద్ధత, చిత్తశుద్ధిని చాటుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

సోమవారం అయన మీడియాతో మాట్లాడారు. అబద్దాలు చెప్పడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారింది. ప్రభుత్వ సభకు, పార్టీ సభకు తేడా తెలియని వారు మన పాలకులు కావడం దౌర్భాగ్యం. కేసీఆర్ ని తిట్టాలి అనుకుంటే పార్టీ సభ పెట్టుకో .. ఎలాగూ తిట్టడానికే కదా సభలు పెట్టేది. చెప్పిందేంటి, చేయాల్సిందేమిటో వదిలేసి వెళ్లిన చోటల్లా అబద్దాలు చెప్పడమే సీఎం రేవంత్ దినచర్యగా మారింది. గత ప్రభుత్వం మీద, కేసీఆర్ మీద అభాండాలు వేయకపోతే రేవంత్ దినం గడవడం లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటింది. అయినా కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం మీద, పాలన మీద దృష్టి పెట్టడం లేదని అన్నారు.

ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ప్రతి విషయానికి విదేశీహస్తం అని ఆరోపణలు చేసేవారు .. తర్వాత అది హాస్యాస్పదంగా మారి పత్రికల్లో కార్టూన్లు వచ్చే పరిస్థితి ఏర్పడింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంతిమంగా మహాత్మాగాంధీ నాయకత్వం వహించిన తర్వాతనే .. అందుకే ఆయన జాతిపిత అయ్యాడు .. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ ఆరేళ్ల జైలు జీవితం గడిపితే .. జవహర్ లాల్ నెహ్రూ తొమ్మిదిన్నరేళ్లు జైలు జీవితం గడిపారు. నెహ్రూ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో దేశంలోని అనేక అంశాలలో వారి పాత్ర విస్మరించలేనిది. దేశంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న వారు గాంధీ మహాత్ముడు, జవహర్ లాల్ నెహ్రూను ఎంతో చిన్నగా చేసి చూయిస్తున్నారు ... స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పాత్ర లేదు కాబట్టి తమను తాము పెద్దగా చేసుకోవడానికి గాంధీ, నెహ్రూలను చిన్నగ చేసి చూయిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేనివారు, వ్యతిరేక పార్టీలను మోసిన వారు కేసీఆర్ ని చిన్నగ చేసి చూపే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

తెలంగాణ వచ్చింది కేసీఆర్ వల్లనే అని ఏపీ ప్రజలే చెబుతారు . ప్రతి దానికి కేసీఆర్ గారిని నిందిస్తే సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం. వనపర్తి పర్యటనలో జిల్లాకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదు .. వెయ్యి కోట్ల అభివృద్ధి పనులు అని డబ్బా కొట్టుకుంటున్నారు. కేసీఆర్ గారి హయాంలో కొత్త జిల్లాలు ఏర్పడ్డాయి .. అక్కడ జరిగిన అభివృద్ధి పనులకే తిరిగి శంకుస్థాపన చేయడం సిగ్గు చేటని అన్నారు.

## పెళ్లిలో గొడవ..యువకుడికి కత్తిపోట్లు

**ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణ నిర్మల్ జిల్లా నిర్మల్ మండలం రత్నాపూర్ కాండ్లి తండాలో నిన్న రాత్రి పెళ్లి ఊరేగింపులో గొడవ జరిగింది. శ్రీకర్, రాజు అనే ఇద్దరు యువకులు మధ్య డాన్స్ చేసే విషయంలో ఘర్షణ పడ్డారు. గొడవ, శ్రీకర్ అనే యువకుడిపై రాజు కత్తితో దాడి చేసాడు. ఘటనలో శ్రీకర్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కత్తి అలాగే వుండిపోయింది. పరిస్థితి విషమంగా వుండడంతో , మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని పోలీసులు అదుపులోతీసుకున్నారు. లక్ష్మణచందా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. .

## దేశ అభివృద్ధికి విద్యా ఎంతో అవసరం

**హైదరాబాద్ దేప్రజాబలం ప్రతినిధి:** శం అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో అవసరమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. అయన తనయుడు వైష్ణవ్ జన్మదినం సందర్భంగా అంబర్పేట గోల్నాక డివిజన్ లంకలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుక్కులతో పాటు బ్యాగులను అందజేశారు.

ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ విద్య, వైద్యనీ, ఉద్యోగ రంగాలలో ప్రతి ఒక్కరు రాణిస్తే అభివృద్ధి చెందుతారని కొనియాడారు. అంతేకాకుండా విద్యార్థులు మంచిగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. పాఠశాలకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానని హామీనిచ్చారు. వైష్ణవ ఫౌండేషన్ ద్వారా ప్రతి ఏటా విద్యార్థులకు ఉచిత కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మాజీ మంత్రి శ్రీకృష్ణ యాదవ్, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, మాజీ అధ్యక్షులు మూల రవీందర్ గౌడ్, కన్వీనర్ ఏదేళ్లి అజయ్ కుమార్, కార్యదర్శులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన సంద్రుగు శ్రీకాంత్

**సిద్దిపేట ప్రజాబలం ప్రతినిధి 03**చేగుంట మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన చెంది కృష్ణ మరణించిన విషయం తెలుసుకొని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రేజరర్ బాల్ రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ నాయకులు భిక్షపతి వెంకట్ రెడ్డి, శ్రీను, గణేష్ , చెంది లక్ష్మణ్ , చెంది రామ్ , వెంకటేష్ ,సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో బీ.ఆర్.ఎస్ ప్రజాభిప్రాయ సేకరణ.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 మార్చి 2025** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ పరిధిలో కార్యకర్తలు గుడ్ మార్నింగ్ మణికొండ పేరుతో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం ఇంటింటికీ ప్రతి ఇంటికి ప్రతీ రోజు ఒక చోట తిరుగడంలో భాగంగా పుప్పాలగూడ నార్సింగి రోడ్డులో గల స్కైలా అపార్ట్మెంట్ ప్రక్క వీధిలోని కులీ కుతుబ్ షాహీ నగర్ కాలనీ ప్రాంతంలో నివసించే మిత్రులు ఎదుర్కుంటున్న సమస్యలు తెలుసు కోవడానికి గుట్టమీది నరేందర్, కృష్ణ రాజీల ఆహ్వానం మేరకు స్థానిక పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆద్వర్యంలో వెళ్ళడం జరిగినదని, అందులో భాగంగా మంచి నీటి సరఫరా రెండు రోజులకు ఒకసారి కేవలం అరగంట మాత్రమే రావడం వలన, పూర్తిగా నీటి టంకర్లపై ఆద్ధారపడ వలసి వస్తుందని దరిమిలా టంకర్ల రేటు పెంచినను ఎక్కువ డబ్బులు కట్టి వాడకానికి నీరు కొనవలసి వస్తుందని వారి బాదలను తెలియ పరుస్తూ వారికి తగిన సహాయ సహకారాలను అందించడానికి అండగా ఉండమని తెలియ పరచినారు. స్థానికుల పిర్యాదు మేరకు ముప్కం చెరువు మొత్తంగా చెత్తా చెదారం వేయడం ద్వారా దుర్గంధంతో కూడిన దోమల బెడద తీవ్రంగా ఎదుర్కుంటున్నామని, ఇలాగే వదిలి వేస్తే ఇట్టి చెరువు త్వరలోనే అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉందని తెలుపుతూ సంబంధిత అధికారులకు తెలియ చేసి పరిష్కారం మార్గం కనుక్కోవాలని. రాత్రి కాగానే వీధి దీపాలు పనిచేయనందు వలన దొంగల బెడదకు భయ పడుతున్నామని, దానికి తోడు సీసీ కెమెరాలు పనిచేయ నందు వలన దిక్కు తోచడం లేదని కావున తగిన పరిష్కారం చేయ వలసినదని. ఇట్టి ప్రజాభిప్రాయ సేకరణలో ఏర్పుల శ్రీకాంత్, గోరుకంటి విఠల్, మాల్యాద్రి నాయుడు, ఉపేందర్నాధ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, కందాట ప్రవీణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి, భాస్కర్ గౌడ్, రేఖ, రామాంజనేయులు, పవన్ తది తరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక డి.జీ ని కలసిన బీ.ఆర్.ఎస్ నాయకులు




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 మార్చి 2025** భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపల్ పరిధిలో తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న విషయం అందరికి విధితమే, అందుకు గాను అవసర నిమిత్తం అగ్నిమాపక నిరోధక వాహనములు అందుబాటులో లేనందు వలన, సమయానికి ప్రమాద స్థలమునకు రాకపోవడం వలన సమయస్ఫూర్తితో ప్రమాదాలను అరికట్ట లేకపోతున్నామని బీ.ఆర్.ఎస్ పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ పరుస్తూ, మనకు దగ్గరలో అగ్నిమాపక శాఖ సెంటర్ లేకపోవడం మన దురదృష్టంగా పరిగణిస్తు నానక్రాంగుడా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఐ.ఆర్.డి.ఎ ఆఫీసు వెనుక గల సంబంధిత అగ్నిమాపక దళ ఆఫీసుకు వెళ్లి సదరు అధికారి అయిన డైరెక్టర్ జనరల్ ఫైర్ సర్వీస్ నాగిరెడ్డిని కలసి తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో అభివృద్ధికి మారుపేరైన మణికొండ గురించి ప్రస్తావిస్తూ రెండు లక్షల పై చిలుకు జనాభా గలిగిన మణికొండ పరిసర ప్రాంతాలలో ఫైర్ సర్వీస్ లేని లోటును తెలియపరుస్తూ వెంటనే సెంటర్ ను ఏర్పాటు చేయమని వినతి పత్రం అంద జేయడం జరిగిన దరిమిలా వెంటనే ప్రతిస్పందించి అందుకు తగ్గ చర్యలు తీసుకొంటానని సమాధానం ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ళ ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, ఉపేందర్నాధ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, యాలాల కిరణ్, కందాడ ప్రవీణ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, ఆరీఫ్ మహమ్మద్, సుమన్, యాలల బెన్నీ, అశ్వక్ అలి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ పూర్తి చేయాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 03 :** మంచిర్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో బడ్జెట్, నిధుల వినియోగం తదితరాల సంబంధిత ఆర్థిక సంవత్సరం ముగింపు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ముఖ్య ప్రణాళిక అధికారి సత్యంతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, ఈ.ఈ.లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఆర్థిక సంవత్సరం ముగింపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో కేటాయించిన అభివృద్ధి పనుల నిర్వహణ కొరకు మంజూరైన నిధులు,ఖర్చుల వివరాలు,గుత్తేదారులకు కేటాయించిన పనుల వివరాలు,ఖర్చులు, జి.ఎస్.టి.ఇతర పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. శాఖల వారిగా అభివృద్ధి, సంక్షేమ పనులకు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేసి పనులు పూర్తి చేసినట్లయితే నిర్ధారణ చేసి 5 రోజులలోగా ధృవపత్రం సమర్పించాలని,డి.ఎం.ఎఫ్.టి.నిధుల నుండి పనుల సంబంధించి పనుల కొరకు నిబంధనల ప్రకారం అడ్వాన్స్ లు విడుదల చేసుకోవాలని,లేకపోతే నిధులు తిరిగి అందించాలని తెలిపారు.జిల్లాలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, సంబంధిత బిల్లులు సమర్పించాలని,మార్చి-2025 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా నిధుల విడుదల, పనుల పురోగతి,ఇతర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో బస్ షెల్టర్ లు నిర్మించాలి

### అంబేద్కర్ చౌరస్తా,ఎన్టీఆర్ చౌరస్థాల్లో అత్యవసరం
### అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు
### మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేత




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 03:** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా,కరీంనగర్ చౌరస్థాల్లో బస్ షెల్టర్ లు నిర్మించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు మున్సిపల్ అధికారులను కోరారు.సోమవారం పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్ రాజశేఖర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...పట్టణంలో ఎండలు పెరిగిపోయాయని, గత సంవత్సరం తమ విజ్ఞప్తి మేరకు తాత్కాలిక షెడ్డు వేశారన్నారు.కానీ ఈ సంవత్సరం ఇంకా షెడ్లు వేయలేదన్నారు. వివిధ పనుల రీత్యా చిన్న పిల్లలు,వృద్ధులు, మహిళలు నిత్యం ప్రయాణిస్తరన్నారు.కాబట్టి వెంటనే ఆయా కూడళ్లలో బస్ షెల్టర్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ,మాలెం చిన్నన్న, సీనియర్ నాయకులు గోల్కొండ సత్తయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్,పెండెం సత్తయ్య, వేముల ప్రేంసాగర్, చామనపల్లి కిషన్,తిమోతి,పట్టణ ఉపాధ్యక్షుడు కండె మొగిలి,దేవి మోహన్,నీరటి మొగిలి,కంకునాల చిన్నయ్య, పెండెం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## సిక్కుల సమస్య పై ఏఐసీసీ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్,సిడబ్ల్యుసి మెంబర్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర సిక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి సర్దార్ రంజీత్ సింగ్

**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 03 :** సిక్కుల సమస్య పై ఏఐసీసీ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్,సిడబ్ల్యుసి మెంబర్ కలిసిన తెలంగాణ రాష్ట్ర సిక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి సర్దార్ రంజీత్ సింగ్ కలుసుకోవడం జరిగింది తెలుపారు.సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏఐసీసీ ఇంచార్జ్ అడ్మినిస్ట్రేషన్ సీడబ్ల్యూసీ మెంబెర్ గూర్ధీఫ్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి,తెలంగాణ రాష్ట్ర సిక్కుల సంఘం సమస్య పై తెలియజేయడం జరిగిందని తెలుపారు.




## ఓటు వేయడం తెల్వని పట్టభద్రులు

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 03:** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల కౌంటింగ్ లో అయోమయం,భారీగా చెల్లని ఓట్లు..సుమారు 40 వేల ఓట్లు చెల్లనివిగా ఉన్నట్లు అంచనా వేసిన కౌంటింగ్ సిబ్బంది,మొత్తం 2 లక్షల 50 వేల ఓట్లు పోలైతే దాదాపు 40 వేల ఓట్లు పైచిలుకు చెల్లనివి కావడంతో ఆందోళనలో పలువురు అభ్యర్థులు,కౌంటింగ్ ప్రక్రియ పై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు,చెల్లని ఓట్లు వివరాలు తెలుసుకొని ఆశ్చర్యపోయిన శ్రీధర్ బాబు, చదువుకున్నవాళ్లకు ఓటు ఎలా వేయాలో తెల్వకపోవడం దురదృష్టకరమన్న మంత్రి

అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు పెంపు.

## యాసంగి పంట సాగుకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 03 :** రాష్ట్రంలో యాసంగి పంట సాగుకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల,విద్యుత్ శాఖల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సాగునీటి శాఖ అధికారులు, వ్యవసాయ,విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు,చెరువులు, వ్యవసాయ బోరుబావుల క్రింద సాగు అయ్యే యాసంగి పంటలకు సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో ఒక ఎకరం కూడా ఎండిపోకూడదని, వచ్చే 10 రోజులు చాలా కీలకమైన సమయమని అన్నారు. ప్రాజెక్టుల నుండి చెరువులను నింపాలని,విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా పర్యవేక్షించాలని, సాగు నీటిని చాలా జాగ్రత్తగా వినియోగించుకోవాలని,వృథా చేయకూడదని తెలిపారు. తహసిల్దార్,నీటిపారుదల శాఖ ఎ.ఈ.,మండల వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని,త్రాగునీరు, సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో గల ప్రతి గురుకులాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న నూతన మెనూ అమలుపై తనిఖీలు నిర్వహించాలని,విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధించాలని,ప్లాస్టిక్ వాడకం కలిగే నష్టాలను ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ... జిల్లాలోని సాగు అయ్యే యాసంగి పంటల కొరకు ఎత్తిపోతల పథకం, ప్రాజెక్టులు,చెరువులు, బోరుబావుల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు,రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా అధికారులు ప్రతి రోజు సందర్శించి నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు అమలు చేస్తున్న మెనూను పరిశీలించి, వసతి గృహాలలో రాత్రి బస చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతిగృహాల సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయంతో సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఫుడ్ సెక్యూరిటీ శాఖ అధికారులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు,ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి భోజనం,వంట తయారీకి వినియోగించే బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, వ్యవసాయ,ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 108 దరఖాస్తుల రాక

### అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### త్వరితగతిన పరిష్కారానికి ఆదేశాలు

### కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా,మార్చి-03(ప్రజాబలం ప్రతినిధి)**జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 45, మున్సిపల్ సిరిసిల్ల 14, జిల్లా సంక్షేమ శాఖ,ఉపాధి కల్పన శాఖ,ఎస్ డి సికి ఆరు చొప్పున,విద్యాశాఖకు 5,ఎస్పీ ఆఫీస్ కు 4,నీటిపారుదల శాఖ,వ్యవసాయ శాఖ, ఎంపీడీవో తంగళ్ళపల్లికి మూడు చొప్పున,డి ఆర్ డి ఓ, రిజిస్టర్, సెస్ కు 2 చొప్పున, సర్వేశాఖ, ఆర్ అండ్ బి, జిల్లా పౌరసరఫరాల శాఖ, సిపిఓ డిపిఓ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ , ఎస్సీ కార్పొరేషన్ కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేత

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఇద్దరు దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ఎల్లారెడ్డి పేట మండలం గొల్లపల్లికి చెందిన దాసరి పవన్ అనే బాలుడు పుట్టుక తోనే నడవలేని స్థితిలో ఉన్నాడు. తనకు వీల్ చైర్ ఇప్పించాలని కలెక్టర్ కు విన్నవించాడు. తనకు మ్యానువల్ ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వేములవాడ లోని సాయి నగర్ కు చెందిన లేదేళ్ల రమేష్ విన్నవించాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు దాసరి పవన్ కు వీల్ చైర్, లేదేళ్ల రమేష్ కు మ్యానువల్ ట్రై సైకిల్, సంక కర్ర జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అందజేశారు. తమకు వీల్ చైర్, ట్రై సైకిల్ అందించి, ఆదుకున్న కలెక్టర్ కు వారు ఇద్దరు కృతజ్ఞతలు తెలిపారు.

### సర్పంచ్ గా గెలవాలని కార్యకర్తల పాదయాత్ర

### పెద్ద రెడ్డి పేట నుండి వట్టిపల్లి వెంకట ఖాజా దర్గా వరకు పాదయాత్ర



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 3 ( ప్రజాబలం** )సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం పెద్దరెడ్డి పేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి లింగయ్య. తాను ఎలాగైనా పెద్దారెడ్డి పేటకు సర్పంచ్ గ. గెలవాలని ఎప్పటినుండో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను. రోడ్లు. మోరీలు సొంతగా తానే గ్రామంలో బోర్ వేయించి పైపులైన్లు పరిచి నల్లాలు బిగించి ఇలా చెప్పుకుంటూ పోతే. తమ గ్రామస్తులు. మార్కెట్ కు కూరగాయలు తెచ్చుకోవడానికి మండల కేంద్రమైన పుల్కల్ కు వెళ్లాల్సి వస్తుందని తానే స్వయంగా గ్రామంలో మొదటిగా ఒక కూరగాయలబండి పెట్టించి కూరగాయల అంగడి ప్రారంభించాడు. ఇప్పుడు గ్రామంలోని ప్రజలు తమ ఊరిలో కూరగాయల సంత జరగడంతో. దూర ప్రాంతానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ గ్రామానికే చుట్టుపక్కల గ్రామవాసులు వస్తున్నారు గ్రామంలోనే కూర గాయాలు. లభించడంతో గ్రామస్తులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.. అయితే ఈరోజు పెద్దరెడ్డిపేట గ్రామ సీనియర్ నాయకులు. కుమ్మరి లింగయ్య సర్పంచ్ గా గెలవాలని. గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు. పెద్దారెడ్డి పేట నుండి ( నాగులపల్లి సమ్మక్క సారక్క)( శ్రీ శ్రీ వెంకటఖాజా దర్గా) వట్టిపల్లి వరకు పాదయాత్రగా బయలుదేరిన కాంగ్రెస్ కార్యకర్తలు. లింగయ్య సర్పంచ్ గా గెలవాలని కోరుకుంటూ. గ్రామంలో ప్రజా కంఠక నడుస్తుందని ప్రజలు పసిడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని పాదయాత్రగా వెళ్తున్నామని అన్నారు

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 3:** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులు పునరావృత్తం కాకుండా వెంటవెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (100) ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్ లో ఉండటం వలన అభ్యర్థులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని జిల్లా అధికారులు గమనించి, దరఖాస్తులు పునరావృత్తం కాకుండా వెంట వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను అదనపు కలెక్టరు ఆదేశించారు. వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పోస్టర్ ను జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టరు విడుదల చేసారు.

# ఏస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం మార్చి 3:** ఒకరి రక్తం దానంతో కొందరి ప్రాణాలను కాపాడుకోవచ్చునని రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్ఎస్ఎస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా పట్నం సునీత మహేందర్ రెడ్డి, బసవరాజు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున విచ్చేసి పాల్గొన్న యువకులను, సహకరించిన కార్యకర్తలను నాయకులను రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచినా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలైట్ నాచారం అధ్యక్షుడు మామిడాల రాజారెడ్డి,




కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ రెడ్డి, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, కరుణాకర్ ,సాయిచంద్, ఆరెళ్ల శ్రీధర్, అక్షంత్ పడాల, రాజేష్, సాయి కుమార్, రాజశేఖర్, ఉదయ్, కృష్ణ, ఆనంద్, సెబాస్టియన్, కమల్, జెస్సీ, ఆంధ్రూ,సన్ని, యశ్వంత్, మహేష్, సృజల్ తధితరులు పాల్గొన్నారు.

### లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

### జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 03:** లింగ నిర్ధారణ పరీక్ష చట్ట రీత్యా నేరమని,పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు శిక్షార్హులు అవుతారని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా అడ్వయిజరీ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 52 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, ఇందులో 5 ప్రభుత్వ ఆధీనంలో, 47 ప్రైవేట్ సెంటర్లు పని చేస్తున్నాయని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి సారించాలని, పరీక్షలు చేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్కానింగ్ సెంటర్లు వైద్యుల వివరాలు,స్కానింగ్ పరికరాల వివరాలు ఆన్లైన్లో పి.సి.పి.ఎన్.డి.టి.లో నమోదు చేయాలని, స్కానింగ్ గదిలో ఎలాంటి ఫోటోలు ఉండకూడదని,స్కానింగ్ చేయించుకునే వారి వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో నూతనంగా 5 స్కానింగ్ సెంటర్లు అనుమతించడం జరిగిందని తెలిపారు. పుట్టబోయేది ఆడ బిడ్డ,మగ బిడ్డ అని అడుగవద్దని,ఇది చట్ట రీత్యా నేరమని,లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించిన వారికి, ప్రోత్సహించిన వారికి 3 సంవత్సరాల వరకు జైలుశిక్ష, 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఆడ పిల్లను కోల్పోతే ఒక తల్లిని,ఒక ఇల్లాలిని, ఒక బామ్మను,ఒక సోదరిని, ఒక స్నేహితురాలిని కోల్పోయినట్లేనని, భ్రూణహత్యలను ఆపేద్దాం ఆడపిల్లను కాపాడుకుందామని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం - బ్రతకనిద్దాం - చదవనిద్దాం- ఎదగనిద్దామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు,-ప్రజలు, వైద్యులు,స్వచ్ఛంద సంస్థలు లింగ నిర్ధారణ పరీక్ష నిరోధంపై నడుము బిగించాలని, అవగాహన కల్పించాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే 9440586982 నంబర్లో సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్ష నిరోధం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కృపాబాయి, పి.ఓ.ఎన్.సి.హెచ్.డాక్టర్ రాధిక,డాక్టర్ రాజ్ కిరణ్,డాక్టర్ అభినవ్,డాక్టర్ విక్రమ్,హీల్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఇబ్రహీం,రాంప్రసాద్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కాంతారావు,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com